



# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక







హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 253, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 23 - అక్టోబర్ - 2024

PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## విద్యార్థులకు గుడ్‌న్యూస్.. దీపావళికి 4 నాలుగు రోజుల సెలవులు!



అమరావతి : దసరా సెలవుల్లో ఎంజాయ్ చేసిన విద్యార్థులు.. ఇప్పుడు దీపావళి పండగ సెలవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ దీపావళి పండగకు వరుస సెలవులు రానున్నాయి. ఈ పండగను అక్టోబర్ 31న నిర్వహించనున్నారు. ఈ దీపావళి పండగను కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులు నిర్వహిస్తుంటే.. మరికొన్ని ప్రాంతాల్లో మిగతా..2లో

## ఉత్తరప్రదేశ్ లోని 'ఆపరేషన్ బుల్డోజర్'పై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బుల్డోజర్ చర్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. యూపీలోని బహ్రెయిచ్?లో 'ఆపరేషన్ బుల్డోజర్'ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం యోగి సర్కారు పై ఫైర్ అయ్యింది. కోర్టు ఆదేశాల్ని ధిక్కరిస్తే చర్యలు కఠినంగా మిగతా..2లో

## సనాతన ధర్మ వివాదంపై మళ్లీ స్పందించిన ఉదయనిధి స్టాలిన్



- సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చిన ఉదయనిధి
- ఆ వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని స్పష్టీకరణ
- పెరియార్, అన్నాదురై, కరుణానిధి భిప్రాయాలనే వెల్లడించానని స్పష్టీకరణ

# హైడ్రా.. మూసీ అంటూ హడావుడి చేస్తే ఇలానే ఉంటాది రేవంత్!

- రియల్ ఎస్టేట్ మార్కెట్ ఊపు తేవటానికి పెద్దగా ప్రయత్నాలు ఏమీ చేయలేదు
- ఇది సరిపోదన్నట్లు ఫోర్త్ సిటీ అంటూ కొత్త కన్ఫ్యూజన్ షురూ చేశారు
- రూ.42,034 కోట్లు కాగా అందులో రూ.4719 కోట్ల మేర తగ్గటాన్నిప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది
- లక్ష్యంగా పెట్టుకున్న ఆదాయం ఎట్టి పరిస్థితుల్లో చేరుకోవాలన్న పట్టుదలతో ప్రభుత్వం



హైదరాబాద్: మంచి చేయాలనుకోవటం తప్పేం కాదు. వ్యవస్థల్ని మార్చాలనుకునే ప్రయత్నాన్ని తప్పనిసరిగా స్వాగతించాల్సిందే. ఏళ్లకు ఏళ్లుగా నడుస్తున్న తప్పుడు పద్దతుల్ని కరెక్టు చేయాలనుకోవటం మంచిదే అయినా.. దానికి పక్కా వ్యూహం అవసరం.

హైడ్రా రంగనాథ్ మాదిరి హడావుడిగా.. లేడికి లేచిందే అన్న సామెతకు తగ్గట్లు వ్యవహరిస్తే లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత.. గత ప్రభుత్వం అనుసరించిన సానుకూల వాతావరణాన్ని కొనసాగిస్తూ.. సెంటిమెంట్ ను బలోపేతం చేసుకుంటూ.. తప్పుడు విధానాల ప్రక్షాళనను చేపట్టాలి.

## డ్రోన్స్.. ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ : సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు



వివరాలు 2లో..

- మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024
- సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభమైన సమ్మిట్
- డ్రోన్స్... ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అన్న చంద్రబాబు
- ఇకపై డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందని వ్యాఖ్య
- మరో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తామని వెల్లడి

అమరావతి : : డ్రోన్స్.. ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అని సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మంగళగిరి లోని సీకే కన్వెన్షన్ రెండు రోజుల పాటు నిర్వహించే డ్రోన్ సమ్మిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా..2లో

## హైడ్రా ఉద్దేశం వేరే! మీ పద్దతికి వ్యతిరేకం.. బీజేపీ ఎంపీ ఈటల ఆసక్తికర కామెంట్స్



- మూసీ ప్రక్షాళన తర్వాత ముందు మురికినీళ్లను శుద్ధి చేయండని ప్రభుత్వాన్ని డిమాండ్
- రసాయన వ్యర్థాలను శుద్ధి చేస్తేనే మూసీ బాగుపడుతుందని సూచించారు
- సూచించారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, చేస్తున్న పద్ధతికి వ్యతిరేకం

## ప్రపంచ దేశాలు సైతం భారత్ వృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నాయి :కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



- ఇద్దరూ అద్భుతమైన నేతలని, అహర్నిశలు శ్రమించే తత్వం ఉన్న నాయకులు
- యువతతో పోటీపడి చంద్రబాబు పనిచేస్తుంటారని, సాంకేతికత వినయోగంపై చర్చలు జరుటారు
- దేశాభివద్ధి కోసం అనునిత్యం ఆలోచించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీపై టీడీపీ నేత, కేంద్ర పౌర విమానయాన శాఖా మిగతా..2లో

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా



- యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
- వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
- అధికారంలోకి రాగానే మాట నిలుపుకునే ప్రయత్నం
- నేడు వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం

అమరావతి : : కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా మిగతా..2లో

## కొండా సురేఖపై పరువు నష్టం కేసు.. ఇదొక గుణపాఠం కావాలి: కేటీఆర్



- పిరికిపందల మాదిరి తన వ్యక్తిత్వంపైన ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు
- మీడియా, సోషల్ మీడియాలో చేసే ఇలాంటి నీచమైన ప్రచారాన్ని వదిలిపెట్టేది లేదని కేటీఆర్ స్పష్టం

హైదరాబాద్: ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టేది లేదంటూ.. కొండా సురేఖపై పరువు నష్టం దావా అంశంలో మిగతా..2లో

## మీకూ, మీ కాంగ్రెస్ పార్టీకో దండం.. అనుచరుడి హత్య నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..




వివరాలు 2లో..

- రక్తం మడుగులో ఉన్న గంగారెడ్డి ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు
- ఈ ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాట్ కామెంట్స్
- కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నేతలకే రక్షణ కరువైంది

## ముంచుకొస్తోన్న గండం.. ఆంధ్రా జిల్లాల్లో అల్లకల్లోలం



అమరావతి : : బంగాళాఖాతంలో ఏర్పడిన అల ప్పీడనం వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఇది తూర్పు మధ్య బంగాళాఖాతంలో పారాదీప్ కు 730 కిలోమీటర్లు, బెంగాల్ ఐలాండ్ కు 770 కిలోమీటర్లు, బంగ్లాదేశ్ కేపు పారాకు 740 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని ఐఎండీ వెల్లడించింది. ఇది క్రమంగా బలపడుతూ రేపటికి తుపానుగా మారనుంది. దీనికి ఐఎండీ దానాగా నామకరణం చేయనుంది. తుపాను తీరం వైపు పయనించే కొద్దీ దాని తీవ్రత పెరుగుతుందని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుంది వాతావరణశాఖ అధికారులు తెలిపారు. సముద్ర తీరప్రాంతాల్లో ఎవరూ ఉండొద్దని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఎల్లుండి పూరీ - సాగర్ ద్వీపం మధ్య తీరందాటే మిగతా..2లో

# టార్గెట్ వైసీపీ.. చంద్రబాబు 'మిషన్ 2.0'

- టీడీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుం డా చేయాలని అప్పటి ముఖ్యమంత్రిగా జగన్ ఆలోచన చేశా
- మిషన్ 1.0 లో వైసీపీ నేతలపై కేసులు పెట్టారు
- 2017-18 మధ్య వైసీపీ నుంచి ఎమ్మెల్యేలను తీసుకున్న చంద్రబాబు
- దీనిలో భాగంగా ఇప్పుడు మిషన్ 2.0ను అమలు చేస్తున్నారన్నది రాజకీయ పరిశీలకుల మాట

అమరావతి : రాజకీయాలన్నాక.. రాజకీయాలే. శత్రుశేషాన్ని మిగలాలని ఏ పార్టీ కూడా కోరుకోదు. ఎంత బలహీన పడితే .. అంత మంచిదని భావిస్తుంది. అందుకే.. వైసీపీ హయాంలోనూ టీడీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుం డా చేయాలని అప్పటి ముఖ్యమంత్రిగా జగన్ ఆలోచన చేశారని అంటారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలను మిగతా..2లో

ఇక.. క్షేత్రస్థాయిలో తమ్ముళ్లు రెచ్చిపోయినా.. అధినాయకులు మౌనంగా ఉన్నారు. ఇంతలో జగన్ ఢిల్లీ వెళ్లి యాగీ చేసేసరికి మిషన్ 1.0ను పక్కన పెట్టారు. ఇక, ఇప్పుడు మిషన్ 2.0 తెరమీదికి వచ్చింది. ఇది పక్కాగా అమలు చేస్తున్నారు. ఎక్కడా ఆరోపణలు లేవు. ఎక్కడా డొంకతిరుగుడు కూడా లేదు.



# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. దీపావళికి 4 నాలుగు రోజుల సెలవులు!

మొదటి పేజి తరువాయి

ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు.. పాఠశాల విద్యార్థులకు దీపావళి పండగకు వరుస సెలవులు రానున్నాయి. దసరా పండగకు దాదాపు 13 రోజుల పాటు సెలవులు ప్రకటించిన విద్యాసంస్థలు ఇప్పుడు దీపావళికి కూడా వరుస సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ మరో నాలుగు రోజుల పాటు సెలవులు రానున్నాయని ఆనందపడుతున్నారు విద్యార్థులు. వరుసగా నాలుగు రోజులు సెలవులు వస్తున్నాయి. అయితే దీపావళికి నాలుగు రోజులు అని మురిసిపోకండి దీపావళికి ఒకరోజు మాత్రమే సెలవు. దీపావళి పండగ అక్టోబర్ 31న (గురువారం) నిర్వహించనున్నారు. ఇంటిల్లి పాది ఆనందోత్సహాలతో జరుపుకునే ఈ పండుగ కోసం విద్యార్థులు, కుటుంబ సభ్యులు తమతమ సొంతూళ్లకు వెళ్తుంటారు. సాధారణంగా దీపావళి పండగను మూడు రోజుల పాటు నిర్వహిస్తుంటారు. మరి కొన్ని ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు నిర్వహిస్తుంటారు.

సీఎం ఉత్తర్వులు జారీ

గురువారం దీపావళి పండగ, శుక్రవారం పనిదినం కావడంతో ఊళ్లకు వెళ్లిన వారు తిరిగి రావడానికి కొంత ఇబ్బంది పడే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని తమిళనాడు సీఎం స్టాలిన్ శుక్రవారం కూడా అంటే నవంబర్ 1 న సెలవు రోజుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శని, ఆదివారాల్లో సెలవు కావడంతో పండుగకు వరుసగా నాలుగు రోజులు సెలవులు లభించనున్నాయి. గురు, శుక్రవారం సెలవులతో పాటు శని, ఆదివారాలు కలిసి వచ్చాయి. దీంతో నాలుగు రోజుల పాటు సెలవులు. మరి తమిళనాడు ప్రభుత్వం లాగానే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా సెలవులు ప్రకటిస్తే ఈ విద్యార్థులకు కూడా నాలుగు రోజుల పాటు సెలవులు రానున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్ 31న దీపావళి సెలవు ప్రకటించినప్పటికీ. నవంబర్ 1న కూడా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

# ఉత్తరప్రదేశ్ లోని 'ఆపరేషన్ బుల్డోజర్'పై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ఉంటాయంటూ పరోక్షంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. "అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించాలనుకుంటే అది ప్రభుత్వం నిర్ణయం. అయితే, కూల్చివేతలను ఎదుర్కొంటున్న నిర్మాణాలు చట్ట విరుద్ధమైతే, మేం జోక్యం చేసుకోబోం" అని ధర్మాసనం పేర్కొంది.

హింసాత్మకంగా మారిన బుల్డోజర్ ఆపరేషన్

ఇకపోతే, స్థానిక అధికారులు అక్టోబర్ 13న బహ్రెయిచ్ లో ఆపరేషన్ బుల్డోజర్‌పై నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత జరిగిన బుల్డోజర్ చర్యల కారణంగా మత ఘర్షణలు జరిగాయని, ఓ వ్యక్తి సైతం ప్రాణాలు కోల్పోయారని కోర్టుకు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు, బహ్రెయిచ్ లో ప్రభుత్వ బుల్డోజర్ చర్యలపై ఇప్పటికే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టనుంది. అంతేకాకుండా.. విచారణ నేపథ్యంలో ఎలాంటి బుల్డోజర్ చర్యలకు ఉపక్రమించొద్దని సుప్రీం ధర్మాసనం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది

# సనాతన ధర్మ వివాదంపై మళ్లీ స్పందించిన ఉదయనిధి స్టాలిన్

సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. సోమవారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ద్రవిడ నేతలు పెరియార్, మాజీ ముఖ్యమంత్రులు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి అభిప్రాయాలనే తాను వెల్లడించినట్టు చెప్పారు. 'మహిళలను చదువుకునేందుకు అనుమతించడం లేదు. వారు ఇల్లు విడిచి బయటకు రాకూడదు. భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలి. పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారు. నేనిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైజ్ఞర్ (కరుణానిధి) మాటలనే చెప్పాను' అని ఉదయనిధి వివరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడైన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబర్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని 'డెంగ్యూ', 'మలేరియా'తో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'సనాతన నిర్మూలన సదస్సు'లో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీశాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం, సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి పేర్కొన్నారు. "నా వ్యాఖ్యలను వక్రీకరించారు. ఒక్క తమిళనాడులోనే కాదు.. దేశవ్యాప్తంగా నాపై కేసులు నమోదయ్యాయి. క్షమాపణలు చెప్పాలని వారు నన్ను డిమాండ్ చేస్తున్నారు. అయితే, చెప్పాల్సిన అవసరం లేదు. నా వ్యాఖ్యలపై నేను కట్టుబడి ఉన్నాను. నేను కళైజ్ఞర్ మనవడిని, క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదు" అని ఉదయనిధి తేల్చి చెప్పారు. తనపై నమోదైన కేసులను ఎదుర్కుంటానని స్పష్టం చేశారు.

# మీకూ, మీ కాంగ్రెస్ పార్టీకో దండం.. అనుచరుడి హత్య నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

హైదరాబాద్ జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డిని దారుణంగా హత్య చేశారు. కారుతో వెనుక నుంచి ఢీ కొట్టి, సంతోష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశారు. రక్తం మడుగులో ఉన్న గంగారెడ్డి ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు. పాతకక్షలతోనే హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలుమార్లు సంతోష్‌పై పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు కుటుంబసభ్యులు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. మరోవైపు గంగారెడ్డి హత్యకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి హత్యకు పాల్పడిన నిందితుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై నిరసన చేపట్టడంతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల తీరుపై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నేతలకే రక్షణ కరువైందని ఆరోపించారు.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ఈ ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మీకూ, కాంగ్రెస్‌కో దండం అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో ఘాటుగా వ్యాఖ్యానించారు.. అవమానించారు, మానసికంగా వేధించారు.. అయినా భరించామన్నారు. కనీసం మమ్మల్ని బతకనివ్వరా అంటూ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థ పెట్టుకొని ప్రజలకు సేవ చేస్తా.. ఇక ఉండలేనంటూ ఆవేదన వ్యక్తంచేశారు. భౌతికంగా నిర్మూలిస్తుంటే పార్టీలో ఎందుకుండాలంటూ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాబితాపూర్ గ్రామంతో పాటు జగిత్యాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు..

# ముంచుకొస్తోన్న గండం.. ఆంధ్రా జిల్లాల్లో అల్లకల్లోలం

మొదటి పేజి తరువాయి



అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100-110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు, అనంతపురం, కృష్ణా, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, వాగులు కట్టలు తెంచుకుని ఊళ్లను ముంచెత్తుతున్నాయి. అనంతపురంలో కనగానపల్లి చెరువుకట్ట తెగడంతో పండమేరు ఉధ్ధృతి పెరిగింది. నగరంలో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. హైదరాబాద్ - బెంగళూరు హైవేపైకి వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల మధ్య రవాణా నిలిచిపోయింది. చిత్తూరు జిల్లా తవణంపల్లిలో కురిసిన భారీ వర్షానికి బహుదానదికి వరద పోటెత్తింది. తొడతర సమీపంలో బహుదానదిపై వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు స్తంభించాయి. 5 గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తాత్కాలికంగా రాకపోకలు సాగించేందుకు అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. మరోవైపు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగు ఉధ్ధృతిగా ప్రవహిస్తోంది. దీంతో డైవర్షన్ రోడ్డుపై టిప్పర్ లారీ, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తెలంగాణలో కురుస్తోన్న వర్షాలకు తోటమూల - వినగడప మధ్యనున్న వంతెనపైకి వరదనీరు చేరింది. అటువైపు వెళ్తున్న టిప్పర్ లారీ వరదనీటిలో చిక్కుకుపోయింది. 20 గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఇటీవలో విజయవాడలో సంభవించిన వరదలు మిగిల్చిన నష్టం నుంచి తేరుకోకుండానే.. రాష్ట్రాన్ని మరోసారి వరదలు ముంచెత్తుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# టార్గెట్ వైసీపీ.. చంద్రబాబు 'మిషన్ 2.0'

మొదటి పేజి తరువాయి



లాగేసుకున్నారని కూడా చెబుతారు. ఇక, 2017-18 మధ్య వైసీపీ నుంచి ఎమ్మెల్యేలను తీసుకున్న చంద్రబాబు.. తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఎందుకంటే.. టీడీపీ ఎమ్మెల్యేలు తమవైపు చూస్తున్నారంటూ.. ఉమ్మడి ఏపీలో రాజ్‌భవన్ వద్ద.. నాటి విపక్ష నాయకుడు జగన్ చెప్పడమే కారణం. కాబట్టి.. ఎవరైనా శత్రుపక్షాన్ని నిర్వీర్యం చేయాలనే కోరు కుంటారు. ఇది తప్పు కూడా కాదు. అయితే.. నియంతృత్వ దేశాల్లో నేరుగా దాడులు ఉంటాయి. ప్రజాస్వామ్య దేశాల్లో ఎన్నికల రూపంలో ఉంటాయి. ఇక, ఇప్పుడు కూటమి పార్టీలు కూడా.. వైసీపీని టార్గెట్ చేసుకున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పుడు మిషన్ 2.0ను అమలు చేస్తున్నారన్నది రాజకీయ పరిశీలకుల మాట. మిషన్ 1.0 లో వైసీపీ నేతలపై కేసులు పెట్టారు. కొన్నేళ్ల కిందటి కేసులను కూడా తిరగదోడారు. ఎవరెవరికి భాగస్వా మ్యం ఉందో తేల్చుకున్నారు. వారందరి పేర్లను నమోదు చేసుకున్నారు. ఇక.. క్షేత్రస్థాయిలో తమ్ముళ్లు రెచ్చిపోయినా.. అధినాయకులు మౌనంగా ఉన్నారు. ఇంతలో జగన్ ఢిల్లీ వెళ్లి యాగీ చేసేసరికి మిషన్ 1.0ను పక్కన పెట్టారు. ఇక, ఇప్పుడు మిషన్ 2.0 తెరమీదికి వచ్చింది. ఇది పక్కాగా అమలు చేస్తున్నారు. ఎక్కడా ఆరోపణలు లేవు. ఎక్కడా డొంకతిరుగుడు కూడా లేదు. కేసులు జోరుగా సాగుతున్నాయి. కీలక నాయకులను విచారణ చేస్తున్నారు. మాజీ ఎంపీల నుంచి మాజీ మంత్రుల వరకు అందరినీ విచారిస్తున్నారు. దీనిలో భాగంగానే వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా విచారిస్తున్నారు. దీని అనంతరం.. సమయం చూసుకుని మిషన్ 3.0ను తెరమీదికి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. అంటే.. ఇక, అరెస్టుల పర్వం.. జైళ్లు వంటివి తెరమీదికి రానున్నాయి. మిషన్ 1.0లో తప్పించుకున్న వైసీపీ.. మిషన్ 2.0, 3.0లలో మాత్రం తప్పించుకునే అవకాశం లేకుండా అష్ట దిగ్బంధనం చేస్తుండడం గమనార్హం.

# హైడ్రా.. మూసీ అంటూ హడావుడి చేస్తే ఇలానే ఉంటాది రేవంత్!

మొదటి పేజి తరువాయి



అంతే కానీ.. హైడ్రా రంగనాథ్ మాదిరి హడావుడిగా.. లేడికి లేచిందే అన్న సామెతకు తగ్గట్లు వ్యవహరిస్తే లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత.. గత ప్రభుత్వం అనుసరించిన సానుకూల వాతావరణాన్ని కొనసాగిస్తూ.. సెంటిమెంట్ ను బలోపేతం చేసుకుంటూ.. తప్పుడు విధానాల ప్రక్షాళనను చేపట్టాలి. అంతే తప్పించి.. రాత్రికి రాత్రి బొమ్మ మొత్తం మార్చేయటానికి ఇదేమీ సినిమా కాదన్న విషయాన్ని సీఎం రేవంత్ అండ్ కో మిస్ కావటం పెద్ద సమస్యగా చెబుతున్నారు. 2024 - 25 తొలి ఆర్నెల్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఆశించిన ఆదాయానికి దగ్గర దగ్గర రూ.5వేల కోట్లు (మరింత సరిగ్గా చెప్పాలంటే రూ.4719 కోట్లు) తగ్గుదల రావటంతో సర్కారు షాక్ తిన్నట్లుగా చెబుతున్నారు. నిజానికి వ్యవస్థలో ఏం చేయాలన్నా.. నిధులు అవసరం. అలాంటిది కొత్తగా ఆదాయ మార్గాల్నిపెంచుకున్నా.. ఎప్పటిలా వచ్చే ఆదాయాలు తగ్గకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో రేవంత్ కాస్త తొందరపాటుతో వ్యవహరించారన్న మాట వినిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం తొలి అర్థభాగంలో నిర్దేశించిన లక్ష్యం రూ.42,034 కోట్లు కాగా అందులో రూ.4719 కోట్ల మేర తగ్గటాన్నిప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. ఈ క్రమంలో ఆదాయం ఎందుకు తగ్గుతోంది? ఇతర రాష్ట్రాల మాదిరి ఎందుకు పెంచలేకపోతున్నామనే అధ్యనం చేసి చెప్పాలని ప్రభుత్వ శాఖలను తాజాగా ఆదేశించింది. నిజానికి రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత అప్పటికే స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్ ఊపు తేవటానికి పెద్దగా ప్రయత్నాలు ఏమీ చేయలేదు ఇది సరిపోదన్నట్లు ఫోర్తు సిటీ అంటూ కొత్త కన్ఫ్యూజన్ షురూ చేశారు. మరోవైపు హైడ్రా పేరుతో చెరువుల ఎఫ్ టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతల్ని ఒక ఉద్యమంలా చేశారు. అప్పటికే వివిధ శాఖల నుంచి అనుమతులు పొందిన తర్వాత నిర్మాణం చేపట్టిన కట్టడాల్ని సైతం కూల్చేయటం.. ఇందులో మధ్యతరగతి.. ఎగువ మధ్యతరగతితో పాటు.. అల్పాదాయ వర్గాలు తీవ్రంగా ప్రభావితం కావటంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. క్రమపద్ధతిలో కాకుండా అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ.. ఎలాంటి చర్చకు అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా కూల్చివేతలపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. దీంతో.. ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గింది. ఈ క్రమంలో అప్పటికే మందగమనంలో ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరింత నెమ్మదించింది. హైదరాబాద్ కు ఐటీ ఉత్పత్తులు.. ఐటీ సేవలు ఎంత ముఖ్యమో.. రియల్ ఎస్టేట్ కూడా అంతే ముఖ్యం. ఎప్పుడైతే కండీషన్లు పెట్టి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవటం మొదలు పెట్టారో.. సెంటిమెంట్ దెబ్బ తిన్న పరిస్థితి. దీంతో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టటంతో పాటు.. నిర్మాణ రంగం సైతం నెమ్మదించినట్లుగా చెప్పాలి. ఈ ఎఫెక్టు మొత్తం ప్రభుత్వ ఆదాయం మీద పడింది. ఆర్నెల్ల వ్యవధిలో అనుకున్న లక్ష్యానికి రూ.4719 కోట్లు తగ్గటమంటే.. నెలకు రూ.800 కోట్ల (సుమారు) మేర తగ్గినట్లుగా చెప్పాలి. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విభాగాల వారీగా సమీక్ష జరిపినప్పుడు మద్యం అమ్మకాలపై పెట్టుకున్న లక్ష్యానికి మించి ఆదాయం రాగా.. జీఎస్టీ.. పెట్రోలియంపై అమ్మకపు పన్ను.. ప్రత్తి పన్నులాంటి ఆదాయాల్లోనూ లక్ష్యాల కంటే తక్కువగా నమోదైనట్లుగా తేలింది. జీఎస్టీ లక్ష్యం భారీగా తగ్గటంతో అందుకు కారణం ఏమటన్న విషయంపై ప్రభుత్వం సీరియస్ గా ఫోకస్ చేసింది. మొదటి అర్థభాగం లోటు.. తర్వాతి ఆర్నెల్ల కాలంలో పూడ్చుకోవటంతో పాటు.. లక్ష్యంగా పెట్టుకున్న ఆదాయం ఎట్టి పరిస్థితుల్లో చేరుకోవాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఆదాయం పెంచే మార్గాల మీదా.. ఆయా రంగాలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరేం జరుగుతుందో చూడాలి.

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా

మొదటి పేజి తరువాయి

బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు.

**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైడ్రా ఉద్దేశం వేరే! మీ పద్ధతికి వ్యతిరేకం.. బీజేపీ ఎంపీ ఈటల ఆసక్తికర కామెంట్స్

హైదరాబాద్: : హైడ్రా ఉద్దేశం వేరే ఉందని నేను చెప్పిన మాటలు ఇప్పటికీ ప్రజలు నమ్ముతున్నారని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు ఈటల రాజేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన తర్వాత ముందు మురికినీళ్లను శుద్ధి చేయండని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థాలను శుద్ధి చేస్తేనే మూసీ బాగుపడుతుందని సూచించారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, చేస్తున్న పద్ధతికి వ్యతిరేకమని అన్నారు. ప్రజల సమస్యల మీద నేను కొట్లడుతున్నారని, మీ సహకారం లేనిదే అది పూర్తి కాదని చెప్పారు.

**ఎంత తిరిగినా ఒడవని నియోజకవర్గం మల్కాజిగిరి**

నన్ను గెలిపించి నాలుగు నెలలు దాటిందన్నారు. ఈ నాలుగు నెలల కాలంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు తప్ప ప్రతిరోజు మల్కాజిగిరి నియోజకవర్గంలోనే తిరుగుతున్నట్లు వెల్లడించారు. ఎంత తిరిగినా ఒడవని నియోజకవర్గం ఇదని, ఎంత విన్నా ఒడవని గాథ ఉంది ఇక్కడ అని తెలిపారు. కలెక్టర్‌ను,హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఎండీని ఎమ్మెల్యేలు అందరితో కలిసి కలిశామన్నారు. అక్కడికి వెళ్ళినా డబ్బులు లేవంటున్నారని, కేంద్రంలో అర్బన్ డెవలప్మెంట్ మంత్రిని కూడా కలిశామన్నారు. స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీ కింద డబ్బులు ఇవ్వమని కోరినట్లు వెల్లడించారు. చెరువుల్లోకి మురుగునీటిని పోకుండా దారి మళ్లించేందుకు గతంలో "స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ కార్యక్రమం" తీసుకువచ్చిందన్నారు. దానికి కొన్ని నిధులు కేటాయించాలని కోరినట్లు వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మహేందర్, కూకట్పల్లి బీజేపీ ఇంచార్జ్ కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు సైతం భారత్ వృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నాయి :కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

మొదటి పేజి తరువాయి



మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. ఇద్దరూ అద్భుతమైన నేతలని, అహర్నిశలు శ్రమించే తత్వం ఉన్న నాయకులని కొని యాడారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు గురించి మాట్లాడుతూ.. ఆయన ఎప్పుడూ కొత్త ఆలోచనలు చేస్తుంటారని, ఆయన యువతతో పోటీపడి చంద్రబాబు పనిచేస్తుంటారని, సాంకేతికత వినియోగంపై చర్చలు జరుటారని అన్నారు. పుతుం అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురించి మాట్లాడుతూ.. దేశాభివద్ధి కోసం అనునిత్యం ఆలోచించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ప్రస్తుతం భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని, ప్రపంచ దేశాలు సైతం భారత్ వృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నాయని రామ్మోహన్ నాయుడు అన్నారు. గత పదేళ్లలో దేశంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 157కు పెరిగిందని, విమానాల్లో ప్రయాణికుల సంఖ్య కూడా పెరిగిందని, భవిష్యత్తుల్లో విమానయాన శాఖను మరింత వృద్ధి సాధించేలా చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.

# కొండా సురేఖపై పరువు నష్టం కేసు.. ఇదొక గుణపాఠం కావాలి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. పిరికిపందల మాదిరి తన వ్యక్తిత్వంపైన ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న వారిని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్.. ఇలాంటి నీచమైన ప్రయత్నాలకు వ్యతిరేకంగా బలమైన స్టాండ్ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటిదాకా ఇలాంటి వ్యాఖ్యలను వదిలిపెట్టినా, ఇక పైన మీడియా, సోషల్ మీడియాలో చేసే ఇలాంటి నీచమైన ప్రచారాన్ని వదిలిపెట్టేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిగా సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో ప్రజల తాలూకు అంశాలకే కు అంతాను ప్రాధాన్యత ఇచ్చాను. ఇతరులపై వ్యక్తిగత ఆరోపణలు, నీచమైన వ్యాఖ్యలు ఏనాడూ చేయలేదు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నీచమైన వ్యాఖ్యలు చేస్తామంటే ఊరుకునేది లేదు" అంటూ కేటీఆర్ హెచ్చరించారు.రాజకీయ విమర్శలపేరు చెప్పి, ఎలాంటి ఆధారాలు లేకుండా నీచమైన వ్యాఖ్యలు చేసే వారికి కొండా సురేఖపై వేసిన రూ. 100 కోట్ల రూపాయల పరువు నష్టం దావా ఒక గుణపాఠం కావాలి. న్యాయస్థానాల్లో సత్యం గెలుస్తుందన్న నమ్మకం నాకున్నది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# డ్రోన్స్.. ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ : సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



దేశంలో ఇలాంటి కార్యక్రమానికి రూపకల్పన చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. డ్రోన్స్.. ముమ్మాటికీ ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అని పేర్కొన్నారు. 1995లోనే తాను ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ గురించి ఆలోచించానని తెలిపారు. ఆ క్రమంలోనే మైక్రోసాఫ్ట్ లాంటి పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చానని గుర్తు చేశారు. మొదటిసారిగా పీపీపీ విధానంలో హైటెక్ సిటీ ని నిర్మించామని అన్నారు. అక్కడ ఐటీ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. నేడు దేశంలోనే హైదరాబాద్ .. గొప్ప నగరంగా తయారైందని పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ను డ్రోన్ హబ్ గా మార్చడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ వరదల్లో డ్రోన్ల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. రెస్క్యూ టీమ్స్ కూడా చేరుకోలేని చోటుకు డ్రోన్లను పంపిం ప్రజలకు ఆహారం, నీళ్లు, మందులు అందజేశామని గుర్తు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో డ్రోన్స్ ఎంతగానో దోహదపడుతాయని, ఎవరైనా తప్పు చేస్తే లైవ్ విజువల్స్ తో నిమిషాల్లో పట్టుకుని శిక్షిస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.ఇక నుంచి డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందని పేర్కొన్నారు. మరో 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని తీసుకొస్తామని అన్నారు. డ్రోన్ సర్టిఫికేట్ ఏజెన్సీని కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఓర్వకల్లులో 300 ఎకరాల భూమిని కూడా కేటాయిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ కంపెనీలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని.. థింగ్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ తమ ప్రభుత్వం విధానమని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య చే పలు అభివృద్ధి కార్యక్రమాలు!!



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం గోలియా తండ గ్రామ పంచాయతీ, ఈ రోజు ఉదయం 8 గంటలకు డి ఎం ఎఫ్.టి నిధులతో సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య విచ్చేయుచున్నారు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు తాజా మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వార్డు మెంబర్లు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ప్రజలు మీడియా మిత్రులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పిలుపునిచ్చారు.

## 15వ విడత సామాజిక తనిఖీ ప్రత్యేక గ్రామసభ!!



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం కుంటల్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక అధికారి జెఎల్ . గణేష్ గాంధీ అధ్యక్షతన 15వ విడత సామాజిక తనిఖీ ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ సమావేశంలో జి గణేష్ (డిఆర్పి) 15వ విడత సామాజిక తనికి సంబంధించిన అంశాలు చదివి వినిపించడం జరిగింది ఈ గ్రామసభ సమావేశంలో రమేష్ (ఎస్ఆర్పి ) ధనలక్ష్మి (టి ఏ) పంచాయతీ కార్యదర్శి రాము, రతన్ లాల్ (ఎఫ్ ఎ), గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మోకాళ్ళ రమాదేవి పోషాలు, మోకాళ్ళ నరసింహారావు, అంబాల యాదగిరి, దనసరి బిక్షమయ్య, శ్రావణ్, ప్రశాంత్, బుగ్గ స్వామి, ధనసరి రజిత, బానోతులక్ష్మి, బుగ్గ సోమయ్య ,తురుస రాము, పోశం రాజు, ఈశ్వరయ్య, బుగ్గ రాధ, అలాం కౌసల్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ లో నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం

### సింగరేణి జిఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి సేవాసమితి అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని తేదీ. 23.10.2024, బుధవారము మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ నందు నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాధ మహర్షి( ఫోన్ నెం: 9849574706) గారిచే ఈ యొక్క ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, డాక్టర్ గారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కావున కొత్తగూడెం మరియు పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం (పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ కోరారు.

## సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలి

### ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై సింగరేణి యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి ఈనెల 7న స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని, పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే నిర్ణయించాలని నాయకులు కోరారు. పెండింగులో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, సుజాత, విమలమ్మ, వెంకటేశ్వర్లు, రాము, అన్వర్, విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ 123వ జయంతి వేడుకలు

### ఆదివాసుల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాట యోధుడు కొమరం భీమ్



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా , బయ్యారం మండలం: కొత్తపేట గ్రామంలోని కోయ జాతి ఆదివాసుల ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు విగ్రహంకు పూల మూలవేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామ పెద్దలు వట్టం వెంకటేష్, మెస్సు బిక్షం. ఈ సందర్భంగా కొత్తపేట మాజీ సర్పంచ్ ఇర్ప మమతరాజేష్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన ఆదివాసీ యోధుడు జల్ ! జంగిల్ !! జమీన్ !!! " మావ నాటే - మావ రాజ్ " మా గూడెం లో మా రాజ్యం " నినాదంతో గెరిల్లా పోరాటం చేసి నేడు దేశం గర్వించ దగ్గ పోరాట యోధుడు గా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గా కీర్తించబడుతున్న ఆదివాసీల ఆశాజ్యోతి " కుమ్రం భీం" దాదా కు 123 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ... అందరు ఐక్యంగా హక్కులను పోరాడి సాదించుకోవాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో కొటేం పుల్లయ్య,ఇర్ప మమతరాజేష్, మెస్సు సురేష్, వర్సప్రకాష్,చాట్ల పాపారావు, ఇర్ప రామరావు, చాట్ల సంపత్,ధనసరి భద్రయ్య,చింత వినోద,పర్శిక రమా,కుంజా నర్సమ్మ, మెస్సు చుక్కమ్మ, తాటి అమల, వట్టం సాంబశివరావు, ఈసాల రాఘవ, ఎట్టి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు రెడ్యనాయక్ కు లేదు

### ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది బీఆర్ఎస్ పార్టీనే రైతులను నిరుద్యోగులను ముంచింది కెసిఆరే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబమే బాగుపడింది నియోజకవర్గ వనరులను దోచుకుతున్న కుటుంబం రెడ్య నాయక్ ది .: ఎల్లావుల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు



డోర్నకల్(గౌతమ్ న్యూస్): 17వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని మోపిన కేసీఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు. డోర్నకల్ ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలు పాలించి డోర్నకల్ పట్టణానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేని రెడ్యనాయక్ ఈరోజు డోర్నకల్ నడిబొడ్డున సమావేశాలు పెట్టడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ ఏద్దేవ చేశారు. డోర్నకల్ కు వచ్చే నైతిక హక్కు రెడ్యానాయక్ కి లేదు. నియోజకవర్గంలో అభివృద్ధి లేకుండా వెనక బడి పోవడానికి ముఖ్య కారకుడే రెడ్యా అని తెలిపారు. ఓవైపు బియ్యం దందా మరోవైపు ఇసుక దందా చేసుకుంటూ నియోజకవర్గ వనరులను దోచుక తిన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు కాకముందే కేసీఆర్ చేసిన అప్పులో 56 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు కట్టిందని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుకుంటూ ప్రతి సమస్యను అధిగమించుకుంటూ ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ ప్రజల మన్నల్ని పొందుతుందని తెలిపారు 500 కే గ్యాస్, ఉచిత బస్సు, పేదలకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీలను అలాగే ఇందిరమ్మ ఇళ్లను కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని 10 ఏళ్లలో నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ వచ్చిన ఈ ఎనిమిది నెలలోనే దాదాపు 55వేల ఉద్యోగాలు నింపి దేశానికే ఆదర్శవంతమైన పాలన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ రైతు భరోసా కూడా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేసేదని తెలిపారు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గారు డోర్నకల్ పట్టణానికి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి త్వరలో భారీగా నిధులు తేబోతున్నారని ఆ నిధులతో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులు కరువయ్యారని ధర్నాకు ప్రజలు ఎవరూ రాలేదని వచ్చినవారు పెయిడ్ కార్యకర్తలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా రైతులకు జరిగిందని మరి కొంతమందికి మరో నెలలో పూర్తిచేసి 31 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేసింది మరో 13 వేల కోట్లు మరో నెలలో పూర్తి చేయనుంది ఇలా ఓవైపు ఉద్యోగాలు మరోవైపులు రైతు సంక్షేమాలు మరోవైపు స్త్రీ సంక్షేమం మరోవైపు స్టార్ట్ కంపెనీలు హైదరాబాద్ అభివృద్ధి ఇలా ఒక్కొక్కటిగా ప్రతిదీ రాష్ట్ర బడ్జెట్ అనుకూలంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వోత్తుల ర్యాలీలో పాల్గొన్న

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్

మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే అనే సమాజ సేవ చేసే గుణం ఉన్న పోలీసులు. మానుకోట జిల్లాలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వోత్తుల ర్యాలి పోలీస్







అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి తెలియజేసారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించునట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సి.ఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, పిడిత ప్రజల ఆశాజ్యోతి ఎస్.ఆర్ శంకరన్ ఐఏఎస్ అధికారి

### గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ కోర్టు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎస్.ఆర్ శంకరన్ ఐఏఎస్ జయంతి కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ తమిళనాడులో జన్మించినటువంటి ఎస్ఆర్ శంకరన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలో సబ్ కలెక్టర్ గా ప్రయాణం మొదలుపెట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు అనేక విధులను నిర్వహించారని, తను వృత్తిలో ఎంత నిబద్ధత కలిగి ఉండేవారో దళిత, గిరిజన, బహుజన పీడిత వర్గాల కోసం అనునిత్యం తపిస్తూ వారు విద్యా, ఉద్యోగ అవకాశాలలో ఎదగాలని దళిత గిరిజనుల కోసం సాంఘిక సంక్షేమ గురుకులాలను స్థాపించటంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. అదేవిధంగా దళిత, గిరిజనుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు కోసం తన కృషి మరువలేనిదని, ఎస్.ఆర్ శంకరన్ కృషి ఫలితంగానే ఈరోజు అనేకమంది కింది వర్గాల ప్రజలు చదువుకొని అనేక రంగాలలో రాణిస్తున్నారని, ప్రభుత్వ విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వానికి, మావోయిస్టులకు మధ్య అనుసంధాన కర్తగా ఉంటూ చర్చలు సఫలీకృతం కావడంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. నేడు ఇలాంటి అధికారులు లేకపోవడం చాలా బాధాకరమని, ఇలాంటి అధికారులను ఇప్పటి అధికారులు ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీ నాయకులు రామ్మూర్తి, సీనియర్ న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ, శ్రీధర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్, వట్టం భాగ్యమ్మ ఆదివాసి మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు, సంపంగి రాం చందర్ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాదులు మోహన్ నాయక్, వాసం అనంద్, సురేష్, చేపూరి గణేష్, నాగారాజు, బీఆర్ఎస్ నాయకులు ముల్క నరేష్, బీసీ సంఘం నాయాకులు నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి

### పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): నల్గొండ -ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో భాగంగా నేడు ప్రభుత్వడిగ్రీ, జూనియర్ కళాశాలు, గిరిజనఆశ్రమ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలు(బాలికలు మరియు బాలురు), సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల, మైనార్టీ గురుకులం, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఓటరు నమోదు పత్రాలను పి.ఆర్.టి.యు.టి.ఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మహబూబాద్ వాసి అయిన పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహబూబాబాద్ మండల, జిల్లా పక్షానకోరనైనది. త్వరలో పిఆర్సి, ఐదు డిఏ ల బకాయిలు ఇప్పించే బాధ్యత పి ఆర్ టి యు తీసుకుంటుందని బద్రి నారాయణ తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు, 317 జీవోపై సుదీర్ఘ పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, బి.గీత, హాల్యా నాయక్, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత, కీర్తన రెడ్డి, భవాని, సరిత, సుశీల, శ్రీనివాస్, మహబూబాబాద్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కొప్పుల నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి సభ్యత్వంలో "రామన్న"



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో పాలమోని బాలరాజ్ అధ్యక్షతన బిజెపి ఇంటింటి సభ్యత్వం చేయిస్తున్న పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మరియు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం చేపట్టారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో దేశ ప్రధానమంత్రి మ్నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు అందాయని పేద ప్రజల కోసం నిత్యం నిరంతరం పనిచేస్తున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్ర మోడీ ఈరోజు వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయకపోవడం దురదృష్టకరం అదేవిధంగా ఆర్ గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు కాబట్టి బిజెపి ఏ గ్రామానికి వెళ్లిన ఈ జిల్లాలో సాదరంగా ఆహ్వానిస్తున్నారు రాబోయే రోజుల్లో బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో అధికారం వస్తుందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం పేరుతో ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత గత టిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో చేతకాని హామీ ఇచ్చి విస్మరించాయని విమర్శించారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు 2500 నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు, అదేవిధంగా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడే అప్పుడే అంటూ మాయమాటలతో మోసం చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కిందని ఆరోపించారు, తెలంగాణలో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో రైతులు లేరు కాబట్టి రాబోయే రోజుల్లో ఏ స్థానిక సంస్థలు ఎన్నికలు వచ్చినా బిజెపి ముందంజ ఉంటుందని అన్నారు, గ్రామాల అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ యొక్క నిధులు ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఎక్కడ చూసినా బిజెపి పార్టీ చేపట్టిన సభ్యత్వ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు,ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వెంకటేష్ బీజేవైఎం అధ్యక్షులు డాకేష్ బూత్ అధ్యక్షులు అంజి ఆఫీస్ ఇంచార్జ్ రామకృష్ణ, శివ జగన్ శంకర్ సంపత్ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు,



# పట్టణ దవాఖానాలను పూర్తి చేయండి

## అడిషనల్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన ఎల్లావుల హరికృష్ణ

డోర్నకల్(గౌతమ్ న్యూస్): డోర్నకల్ పట్టణ కేంద్రంలో మూడు పట్టణ దవాఖానాలు కొంతమేర పనులు జరిపి ఆపివేశారని అవి వెంటనే పూర్తిచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ తెలిపారు. ఈరోజు వివిధ సమస్యల పరిశీలన కొరకు డోర్నకల్ విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ గారిని కలిసి వివరించడం జరిగిందని రాబోయే జనవరి వరకు ఆ నిధులను ఉపయోగించుకోకపోతే మూడు దవఖానాలకు మంజూరైన 60 లక్షల రూపాయలు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉందని కావున వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ గారు సానుకూలంగా స్పందించి డిఎంహెచ్ఓ గారితో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మైనారిటీ గురుకుల విద్యాసంస్థలు ఖాళీలు భర్తీ చెయ్యాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ మహమూద్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): స్థానిక సంస్థల కలెక్టర్ లెనిన్ టోప్పో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ మహమూద్ మాట్లాడుతూ అకాడమిక్ సంవత్సరం ప్రారంభంలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థలు ఖాళీలు భర్తీకి పూనుకున్న ప్రభుత్వం అర్హులను ఎంపిక చేసినప్పటికీ నేటికీ కూడా ఆర్డర్ కాపీలు మంజూరు చేయలేదు. ఈ సమస్యపై అనేకమార్లు జిల్లా సంక్షేమ అధికారికి విన్నవించిన ఫలితం లేదన్నారు, విద్యాసంస్థలం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం వలన విద్యార్థులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. కావున వెంటనే ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకటన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆబోత్ అశోక్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..



(గౌతమ్ న్యూస్): కురవి మండల పరిధి లో గల లింగ్యతండా( బి )గ్రామానికి చెందిన భూక్య మౌనిక/ఆశోక్ కు 60.వేలు,గుగులోత్ రాంబాయి/. రాంలాల్ . కు 34 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్



కింద మంజూరు కాగా, చెక్కులను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారి ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులు లబ్ధి పొందిన భాదితులకు చెక్కులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమాన్ని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గారు, యస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ గారు,ఇస్లావత సుధాకర్ గారు, లింగ్యా తండ (బి) గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు హరిలాల్ నాయక్ గారు, కురవి మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాలోతు రమేష్ నాయక్ గారు, కురవి మండల యూత్ నాయకులు అనిల్, శ్రీధర్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎస్.ఆర్ శంకరన్ రిటైర్డ్ ఐఏఎస్ జయంతి వేడుకలు నిర్వహించిన

## సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కీర్తిశేషులు ఎస్సార్ శంకరన్ మాజీ ఐఏఎస్ అధికారి జయంతిని పూలమాలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ శంకరన్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేసిన రని వారి యొక్క జీవితాన్ని అట్టడుగువర్గాల వారికి ముఖ్యంగా హరిజనులకు, గిరిజనులకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో గురుకుల పాఠశాలలో హాస్టల్లో ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని ముఖ్యంగా గిరిజన ఆదివాసీల కోసం ఐటిడిఏ సంస్థను ఏర్పాటు చేశారని కొనియాడారు. అదేవిధంగా ఆయన ఐఏఎస్ ఆఫీసర్ గా పని చేస్తున్నప్పుడు సోషల్ వెల్ఫేర్ కార్యదర్శిగా ఉన్నప్పుడు జీవో నెంబర్ 121 విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరర్ జిమిడి మల్లేష్, ఉట్ల గణేష్, మీసాల శ్రీహరి, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సకినాల సమ్మయ్య, వంగపండ్ల సుమన్, లాయర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మెట్ పల్లి పోలీసులు



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో ఈనెల 10న రోడ్డు ప్రమాదంలో చనిపోయిన హెూంగార్డ్ సుబ్బరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ఉమామహేశ్వర మాట్లాడుతూ సుబ్బరాజు కుటుంబంలో అతని తల్లి, భార్య, ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తె.. ఉన్నారని మొత్తం కుటుంబం సుబ్బరాజు పై ఆధారపడి ఉంటుండే.. వాళ్ల కుటుంబం ఆర్థిక పరిస్థితి మరియు వారి పోషణ గురించి డిఎస్ పి. ఉమామహేశ్వరరావు సీఐ నిరంజన్ రెడ్డి.. మెట్పల్లి పోలీసుల తరపున 50 వేల రూపాయలు సుబ్బరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాహయం అందజేశారు. వారి కుటుంబానికి తప్పకుండా ఆదుకుంటామని.. డి ఎస్ పి... సీఐ..లు తెలిపినారు..

# కోయగూడెం ఓసి కాంట్రాక్ట్ కార్మికులు చర్చలు సఫలం





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): కోయగూడెం మైన్ ఎల్ ఎస్ ఎన్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంతో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కోరం సురేందర్ నాయకత్వంలో ప్రెసిడెంట్ మచ్చ సుధాకర్ అధ్యక్షతన ఎల్ ఎస్ ఎన్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ జిఎం శివ తో మరియు పీఎం రాజమోహన్ రెడ్డి తో జరిగిన చర్చలు ఫలభద్రమయ్యాయి అధ్యక్షులు తెలియజేశారు కార్మికుల సమస్యలపై 25 సమస్యలు శివ ముందు ఉంచడం జరిగింది ప్రధానంగా చర్చల్ లో జీతం పెంచుకోవడం జరిగింది, అని అన్నారు, బోనస్ సాధ్యమైనంత త్వరగా కుదిరితే వచ్చేనెల అందరి అకౌంట్లో ఇస్తాను లేదంటే డిసెంబర్ లో కచ్చితంగా ఇస్తానని మాట ఇచ్చారు, బోనస్ లేట్ అయిన కారణంగా దీపావళి పండుగకు ప్రతి కార్మికుడికి 5000 రూపాయలు అడ్వాన్సుగా ఇవ్వడానికి ఒప్పుకున్నారని ఇచ్చి నా అడ్వాన్సు బోనస్ లో కట్ చేసుకునే విధంగా మాట్లాడడం జరిగిందని, ట్యాంకర్ డ్రైవర్లకు కూడా వోల్వో డ్రైవర్లతో సమానంగా వేతనం ఇస్తాను అని ఒప్పుకున్నారు, అన్ని విభాగంలో తెలియజేశారు పనిచేసే ప్రతి



కార్మికులకు జీతాలు వారి వారి జీతాలను బట్టి వేరియేషన్ ప్రకారం పెంచుతామని చెప్పారు, పిఎఫ్ కూడా ఇప్పుడు రెండు నెలల సంస్థకు చెల్లించాము ప్రతినెల రెండు నెలల పిఎఫ్ డబ్బులు జమ చేస్తూ మొత్తం క్లియర్ చేస్తామని ఒప్పుకున్నారని, క్రిస్మస్ పండుగకు ప్రతి ఒక్క కార్మికుడికి అన్ని విభాగాల కార్మికులకు రెండు జతల బట్టలు ఇస్తానని ఒప్పుకున్నారు, తెలియజేస్తూ, కార్మికులతో జరిగిన చర్చలు ఫలించాయని వారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల కార్మికులు పాల్గొన్నారు ఈ చర్చలలో పాల్గొన్న పెద్దలందరికీ మరియు కార్మికులందరికి యూనియన్ తరపున ధన్యవాదాలు, తెలియజేశారు.

# ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి గంగాధర్

## పల్లెల్లో ప్రజలకు ఆపద వస్తే నేనున్నానని మర్చిపోకండి...

## వాంకుడోత్ ధాని కుటుంబానికి అండగా ఉంటాం

## : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి గంగాధర్.






డోర్నకల్(గౌతమ్ న్యూస్): మండలంలోని మలైకుంటతండా గ్రామంలో మంగళవారం ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన వాంకుడోత్ ధాని చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి గంగాధర్. అదే గ్రామంలో నాడు ఓ అంగవైకల్యం ఉన్న అఖిల్ కు బాసటగ నిలిచి ఉపాధి కల్పించారు.నేడు వాంకుడోత్ ధాని కుటుంబానికి మనోధైర్యం ఇచ్చి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా నాయకులు తాళ్లూరి గంగాధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలకు ఆపద వస్తే నేనున్నానని మర్చిపోకండి...ఎప్పుడు అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రామయ్య,



యడమ కంటి రవి, అఖిల్, నజీర్ పాషా, వంకాయలపాటి రామారావు, బుల్లెట్ వెంకట్, సపావత్ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్ కు డాక్టరేట్

## శుభాకాంక్షలు తెలియజేసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



వరంగల్(గౌతమ్ న్యూస్): అన్నామలై యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్ కు డాక్టరేట్ ను అన్నామలై యూనివర్సిటీ అధికారులు 86 వ స్నాతకోత్సవం లో తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన తోటకూరి శ్రీలేఖ గౌడ్ కాకతీయ యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పనిచేస్తున్న సోల్తి.కిరణ్ గౌడ్, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహంతో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గైడ్ డాక్టర్ ఎస్ విజయ భాను, అసోసియేట్ ప్రొఫెసర్ కో గైడ్ డాక్టర్ పొలాల నిరంజన్ రెడ్డి, ప్రొఫెసర్ సి ఎస్ సి కిట్స్ పర్యవేక్షణలో రియాక్టివ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ లు సెక్యూర్ ద క్లౌడ్ సిస్టం అనే అంశంపై పి హెచ్ డి పూర్తి చేసి పరిశోధన గ్రంథంను సమర్పించారు. దీంతో ఆమెకు అన్నమలై యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ పట్టా తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా ప్రధానం చేశారు. బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుతం ఆమె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ ను అందుకున్న శ్రీలేఖ గౌడ్ కు కుటుంబ సభ్యులు, వాగ్దేవి కాలేజీ యజమాన్యం, తోటి అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, గ్రామస్తులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో మరో భారీ రియల్ ఎస్టేట్ మోసం !



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్‌లో స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ అనే సంస్థ బోర్డు తిప్పేసింది. తక్కువ ధరలే ప్లాట్లు ఇస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న ఈ కంపెనీ వంద కోట్లలకుపైగా వసూళ్లు చేసినట్లుగా తెలుస్తోంది. అయితే నెలలు గడిచిపోతున్నా ప్లాట్లు ఇవ్వకపోవడం తమ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులంతా ఆ కంపెనీ కార్యాలయం ఉన్న ఎల్బీనగర్ లో ఆందోళనకు దిగారు. స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ సంస్థ ఫామ్ ల్యాండ్స్, హెచ్ఎండీఏ ప్లాట్లు అమ్ముతామని ఏజెంట్లను పెట్టుకుని విస్తృతంగా ప్రచారం చేసుకుంది. మొదట్లో పెద్ద ఎత్తున లగ్జరీ కార్యక్రమాలు నిర్వహించింది. ఏజెంట్లకు ఆడికార్లు వంటివి బహుకరించింది. ఈ బిల్డప్ చూసి భారీగా భూములున్నాయని చాలా మంది అనుకున్నారు. పద్ద ఎత్తున రిటర్న్ వస్తాయని చెప్పి ప్లాట్ల కోసం డబ్బులు కట్టించుకున్నారు. ఏవో ఒప్పంద పత్రాలు ఇచ్చారు కానీ అందులో భూమి, ప్లాట్ల వివరాలు లేవు. మూడేళ్ల నుంచి వారి కార్యకలాపాలు తగ్గిపోయాయి. డబ్బులు కట్టిన వారు తమ ప్లాట్లు తమకు ఇవ్వాలని అడుగుతున్నా స్పందించడం లేదు. చివరికి వారు స్పెక్ట్రా కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్కువ ధరకు ప్లాట్లు అని చెబితే సర్వం పోగొట్టుకున్న కుటుంబాలు లబోదిబోమంటున్నాయి.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ కమిషనర్



వనపర్తి (గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా మున్సిపల్ కమిషనర్ కందికట్ల ఆదిశేషు 20 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. 2023 లోని పెయింటింగ్ మరియు సీసీ రోడ్ల కాంట్రాక్ట్ పనులకు నిధులను మంజూరు చేయడానికి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి.

# బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నందగిరి రజనీకాంత్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి రజనీకాంత్(అడ్వకేట్) ను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని నందగిరి రజనీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నందగిరి రజనీకాంత్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో బీసీలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం లేని సమాజ స్థాపనే లక్ష్యం




నర్సంపేట (గౌతమ్ న్యూస్): మాదక ద్రవ్యాల వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈసమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ , నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ , సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి




సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందన్నారు. మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ , హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గండి వీరేందర్ గౌడ్



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): హైద్రాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున గండి వీరేందర్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. అ బాధ్యత తో పాటుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ గా బాధ్యతలు ఇవ్వడం జరిగింది.. అదేవిధంగా డిస్ట్రిక్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్ద కాసు కుమారస్వామి యాదవ్ ను నియమించడం జరిగింది. ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, యువకుడు ఉత్సాహవంతుడు గండి వీరేందర్ గౌడ్ జిల్లా అధ్యక్ష పదవి అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముంజాలా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ అన్నగారి నాయకత్వం లో మీ మందరం బీసీల రాజ్యం కోసంపనిచేయడం మాలాంటి యువకులను ప్రోత్సహించడం మరియు బీసీల అభ్యున్నతికై మా వంతు బాధ్యత నెరవేరుస్తామని చెప్పారు, అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని... నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని,.. చట్ట సభలాల్లో రాజకీయ రిజర్వేషన్లు,.. మీ మెంతో...మాకు అంత వాటా.. అనే నీనాదం తో ముందుకు పోతామణి,మా లాంటి బీసీ యువకులు అగ్రకులాల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ అన్న మరియు ముంజలా రాజేందర్ గౌడ్ న్యా యకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ,మండల,డివిజన్ మరియు జిల్లాల, పార్లమెంట్ వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు.నన్ను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్నగౌడ్,జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు గాడిపెల్లి శేఖర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు

# రోడ్డెక్కిన పోలీస్ భార్యలు



వరంగల్ (గౌతమ్ న్యూస్): శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజల జీవితాలకు, రాజకీయ నాయకుల ఆస్తులకు, రక్షణ కల్పిస్తున్న పోలీసు భార్యలు ఈరోజు రోడ్డెక్కారు. వరంగల్ జిల్లా మామునూరు 4వ బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. కానిస్టే బుళ్లను వెట్టిసాకిరి చేపిస్తూ,కనీసం సెలవులు కూడ ఇవ్వకుండా. కుటుంబానికి దూరం చేస్తున్నారని పోలీస్ భార్యలు కన్నీరు మున్నీ రుగా విలపిస్తున్నారు. అధికారులు తమ సమస్యలను పరిష్కరించాలని కానిస్టేబుళ్ల భార్యలు ఈరోజు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు.నిరసనను ఆపేందుకు ఆర్ టీ ఓ ఆఫీస్ నుండి మామునూరు బెటాలియన్ వరకు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. రిజర్వ్ పోలీసుల బాధ లను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి,ని కోరారు.. కొత్త డీజీ రావడం తోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై పోలీసుల కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఒడిశా, పశ్చిమబెంగాల్ వైపు దూసుకువస్తున్న 'దానా' తుఫాన్



న్యూఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 'దానా' తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం పేర్కొంది. ఇది ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలవైపు పయనిస్తోందని, వచ్చే మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ.. పారాదీప్ (ఒడిశా)కి ఆగేయంగా 700కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమబెంగాల్) దక్షిణ ఆగేయంగా 750 కి.మీ, ఖేపుపరా (బంగ్లాదేశ్) ఆగేయంగా 730 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. శుక్రవారం ఉదయం పూరీ సాగర్ ద్వీపం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. తుఫాను ప్రభావంతో ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు 100 -110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఒడిశాలోని పూరి, కుర్దా, గంజామ్, జగత్సింగ్‌పూర్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. దానా తుఫాను ప్రభావంతో మెరుపులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 14 ప్రభావిత జిల్లాల్లోని విద్యాసంస్థలకు అక్టోబర్ 23 నుండి 25 వరకు మూసివేయాలని ఒడిశా ప్రభుత్వం ఆదేశించింది. అదేవిధంగా పశ్చిమబెంగాల్‌లోని పుర్బా, పశ్చిమ మేదినీపూర్, నార్త్ 24 పరగణాలు, సౌత్ 24 పరగణాల జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది. దానా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని రామేశ్వరంలో మంగళవారం తెల్లవారు జామునుండి భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరమంతా జలమయమైంది.

## తీర్పుని దేవుడికి ఆపాదించడం కరక్టేనా .. !



న్యూఢిల్లీ : అయోధ్య (రామజన్మభూమి-బాబ్రీ మసీదు) తీర్పుపై ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. సిజెఐ నిజాయితీకి మేధావులంతా నిర్ఘాంతపోగా, పక్షపాతం చూపే హిందూత్వ రాజకీయ నేతల హృదయాలు పులకించిపోయాయి. హిందు-ముస్లింల వ్యాజ్యానికి ముస్లింలకు అనుకూలంగా తీర్పు వెలువరించిన ఓ ముస్లిం న్యాయమూర్తి తనకు అల్లానే పరిష్కారం చూపించారని వెల్లడిస్తే.. - ఇలా తన సొంత తీర్పుని దేవుడికి ఆపాదించడం సరికాదని పలువురు మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. వివరాలకొస్తే.. గతవారం మహారాష్ట్రలో జరిగిన బహిరంగ సభలో సుప్రీంకోర్టులో జడ్జీగా ఉన్న డివై చంద్రచూడ్ అత్యంత వివాదాస్పద తీర్పులలో ఒకటైన అయోధ్య తీర్పు గురించి ఇలా వెల్లడించారు. "తరచుగా మేము కేసులను ఎదుర్కొంటాము. అయితే ఒక్కోసారి త్వరగా పరిష్కారానికి రాలేము. మూడు నెలలుగా నా ముందున్న అయోధ్య తీర్పు సమయంలో ఇదేవిధంగా జరిగింది. నేను దేవుని ఎదుట కూర్చుని పరిష్కారం కోసం వేడుకున్నాను" అని అన్నారు. దేవుడు సమాధానం పంపిన తర్వాత న్యాయమూర్తులకు మిగిలిన ఏకైక పని చట్టాల తార్కిక వాదనతో పరిష్కారాన్ని అలంకరించడం. ఆ తీర్పుతో అయోధ్యలో ఆలయం నిర్మితమైంది. అయితే ఐదుగురు న్యాయమూర్తులు దైవం అందించిన తీర్పుకి చూపిన విశ్వాసాన్ని దేవుడు కూడా గౌరవించాడని మేధావులు పేర్కొన్నారు. తీర్పు సమయంలో సిజెఐగా ఉన్న రంజన్‌గొగోరును రాజ్యసభకు పంపారని, బెంచ్‌లోని ఇద్దరు అదనపు న్యాయమూర్తులు సిజెఐలుగా పదోన్నతి పొందారని అన్నారు. మరో ఇద్దరు అదనపు న్యాయమూర్తులలో ఒకరినీ పదవీ విరమణ తర్వాత గవర్నర్‌గానూ, మరొకరు నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు చైర్మన్‌గా నియమితులయ్యారని మేధావులు పేర్కొన్నారు.

## ఎండు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### రూ.లక్షా94 వేల విలువగల 7 కిలోల 760గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం




ఖానాపురం(గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం ఐనపల్లి వద్ద పోలీసులు ,రూ1,94,000 విలువగల 7 కిలోల 760గ్రాములు ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. ఖానాపురం ఎస్ ఐ రఘుపతి కథనం ప్రకారం.. ఖానాపురం నుండి బుధరావుపేట కు పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిమిత్తం మంగళవారం ఉదయం వెలుతుండగా మార్గమధ్యలో ఐనపల్లి నందు విజేత ఐటిఐ కాలేజీ వద్ద వడ్డె రాజశేఖర్ కిరాణం షాపు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతూ కనిపించారు.ఈమేరకు పోలీస్ సిబ్బంది,టాస్క్ ఫోర్స్ పోలీసుల సహాకారంతో వారిఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించగా భద్రాద్రి కొత్తగూడ జిల్లా దుమ్మగూడెం మండలం,మారాయిగూడెం గ్రామానికి చెందిన అప్కా నాగేశ్వర్ రావు, నుపకృష్ణ లు కలిసి చత్తీష్ ఘడ్ నుండి రూ1,94,000 విలువగల 7 కిలోల 760గ్రాములు ఎండు గంజాయిని తీసుకుని వరంగల్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ ల లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముట కొరకు వెలుతున్నట్లు అంగీకరించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 7 కిలోల 760 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్ ఫోన్ లను స్వాధీనపర్చుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

జగిత్యాల (గౌతమ్ న్యూస్): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. ఆదివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన పనులను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో జర్నలిస్టులు తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, కోశాధికారి ఆర్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు సంజీవరాజు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జయపాల్, కోశాధికారి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివాస్, ఆముద లింగారెడ్డి,చింత గంగాధర్, వేముల కృష్ణ, మోహన్ రావు, కాంతారావు, సత్యం, ఎం.గంగాధర్, మల్యాల సతీష్, ప్రసాద్, రమేష్, సంపత్, ఎం.అజయ్,బి.అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడిలా.. అక్కడలా!




రాష్ట్రాన్ని తాజాగా రెండు సమస్యలు ఓ కుదుపు కుదిపేస్తున్నాయి. జీవో 29ఇష్యూతో గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయా లేదా? అన్న గందరగోళానికి గురిచేశాయి. వేలాది నిరుద్యోగుల జీవితాలకు ముడిపడి ఉన్న ప్రశ్న ఒకటి అయితే, రెండోది సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్. గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్న ఈ శక్తులకు ప్రభుత్వ అనాలోచిత చర్యలు, పనులు అయాచిత ఆయుధాలుగా ఉపయోగపడు తున్నాయి. భాధితులు, సమస్యను ఎదురుకునే వాళ్లు ఈ విచక్షణను అర్థం చేసుకోకుండా ముందుకుపోతే యావత్ సమాజానికే నష్టం. నేడు రాష్ట్రంలో బీజేపీ చేస్తున్న పని అచ్చంగా అలాగే ఉంది. పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నప్పుడల్లా ఏదో ఒక వివాదం వెంటాడుతున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత చేసిన ప్రయత్నాలు సక్సెస్ కాలేదు. ఎట్టకేలకు గతేడాది నోటిఫికేషన్ వెలువడింది. ఇప్పటికి మూడుసార్లు ప్రిలిమ్స్ జరిగినా మెయిన్స్ సమయానికి ఏదో ఒక వివాదం ముంచుకొచ్చి నిర్వహణ సందిగ్ధంలో పడుతున్నది. తాజాగా జీవో 29 ఇష్యుతో షెడ్యూలు ప్రకారం పరీక్షలు జరుగుతాయో లేవో అనే కన్ఫ్యూజన్ అభ్యర్థులను కలవరపెట్టింది. పరీక్షల నిర్వహణకు హైకోర్టు గ్రీన్ సిగల్ ఇచ్చినా రాష్ట్రంలో ఆందోళనలు ఆగలేదు. సోమవారం (మరికొన్ని గంటల్లో పరీక్ష అనగా) సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు నిరాకరించింది. దీంతో సోమవారం యధావిధిగా పరీక్షలు జరిగాయి. వేలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. కానీ, ఈ సమస్యపై ఉద్యోగార్థుల పక్షం మేమున్నామంటూ తెగ ఫోజులుకొడుతూ, రిజర్వేషన్ల గురించి సైతం గొంతు చించుకుంటూ ఆందోళనకు దిగితున్నట్టుగా బీజేపీ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. తెలంగాణలో రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేస్తున్న కేంద్రమంత్రులు కేంద్రంలో మాత్రం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ రిజర్వేషన్ల ఊసేలేకుండా చేస్తున్నారు. ఇది ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ప్రతియేటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ ఊరించి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ ఆచరణలో యువతరాన్ని నిట్ట నిలువునా ముంచేసింది. మోడీ ప్రభుత్వ విధానాల కారణంగా పనిచేసే చేవ ఉన్నా.. ఉపాధి దక్కక యువతరం ఈసురో మంటోంది.. భారత్లో ఉపాధి పరిస్థితి భయంకరంగా ఉందని నిరుద్యోగిత రేటు, కీలక లేబర్ సూచీలు స్పష్టం చేస్తున్నాయి. వాటిపై పల్లెత్తుమాట మాట్లాడని సదరు బీజేపీ నేతలు రాష్ట్రంలో మాత్రం నిరుద్యోగం గురించి, రిజర్వేషన్ల అమలు గురించి రచ్చ చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది. తాజాగా సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్లో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి 'హిందువులకు చీమునెత్తురు లేదా, గాజులేసుకుని కూర్చొన్నారా' అంటూ విరుచుకుపడ్డారు. ఇక మాధవిలత అయితే మాటకు ముందు, వెనక సనాతనం, హిందుత్వం తప్ప ప్రజలు, ప్రజా సమస్యలు అనే ముచ్చటే వుండదు. ఈ వివాదంపై ఒక కేంద్ర మంత్రి సమగ్ర విచారణ జరగాలని అంటారు. ఇంకో కేంద్ర మంత్రి వెళ్లి నోరు పారేసుకుంటున్నారు. ఆ పార్టీ మరో ఎంపీ ధర్మపురి అరవింద్ సైతం స్పందిస్తూ 'నుపుర్శర్మకు మద్దతు తెలిపినందుకు రాజస్థాన్లో ఒకర్ని గొంతుకోసి చంపేశారనీ, దాన్ని గుర్తుపెట్టుకోవాలి' అని హెచ్చరికలు జారీ చేశారు. అంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇదే పద్ధతిని అనుసరిస్తారా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. మత విద్వేషాల మీద వున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై ఉండదు. రోజుకొక వివాదం.. పూటకో రచ్చ చేస్తోన్న నేతల తీరు మారదా? 'మత మీటర్ లేనిదే కిలోమీటర్ నడవలేని నేతలు' తెలంగాణలో పాగా కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ప్రతిపక్ష పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు చేయని కుట్ర, కుతంత్రం లేదు. ఆ కోణంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, అప్రదిష్ట పాల్జేసేందుకు ఇక్కడి కమలం నేతలు పావులు కదుపుతున్నారనే వాదనలను మనం కొట్టిపడేయలేం. అందులో భాగంగానే ప్రతి సందర్భాన్ని తనకు అవకాశంగా మార్చుకుంటుంది. ప్రభుత్వ తప్పిదాలే వారికి అవకాశం కల్పిస్తున్నాయి. ఈ మతతత్వ శక్తులను రానీయకుండా అడ్డుకట్ట వేయాలంటే ప్రజల సమస్యలను, నిరుద్యోగుల భయాలను నివృత్తి చేసి, రిజర్వేషన్లకు ఇబ్బందిగా ఉన్న 29జివోను ప్రభుత్వం విరమించుకోవాలి. ఆ సమస్యను పరిష్కరించాలి. మతపరమైన ఘర్షణలు తలెత్తకుండా సామరస్య పూర్వకంగా వ్యవహరించాలి. లౌకికపక్షాలను కలుపుకుని ముందుకు సాగాలి. అప్పుడే గుంటనక్కలకు చెక్ పెట్టగలం!

# ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ బీభత్సం

### 33మంది పాలస్తీనియన్లు మృతి- బీరుట్ శివార్లపై విరుచుకుపడిన క్షిపణులు



గాజా, బీరుట్ : సోమవారం తెల్లవారు జాము నుంచి గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో 18మంది జాబాలియా శరణార్థ శిబిరానికి చెందిన వారే. మరోవైపు ఉత్తర గాజాలో ప్రజల బలవంతపు తరలింపు కొనసాగుతోంది. ప్రజలను బలవంతంగా అక్కడ నుండి తరలిపోయేలా ఆదేశాలు జారీ చేయడం, అలాగే మారణహోమం కొనసాగించడం ద్వారా ఉత్తర ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందంటూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా, బీరుట్లోని దక్షిణ శివార్లలో ఇజ్రాయిల్ 12 క్షిపణులతో దాడి జరిపింది. శనివారం ఇలాగే జరిపిన దాడిలో 16మంది మరణించారు. తాజా దాడిలో ఎంతమంది చనిపోయారో ఇంకా వివరాలు తెలియరాలేదు. దక్షిణ లెబనాన్లో శాంతి పరిరక్షక దళాలు ఉపయోగించే టవర్ను ఇజ్రాయిల్ ఆర్మీ బుల్డోజర్లు నేలమట్టం చేశాయి. లెబనాన్లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్ఐఎఫ్ఐఎల్)పై ఇది తాజా దాడి అని యూఎన్ పేర్కొంది. గాజాలో ఇప్పటివరకు 42,603మంది మరణించగా, 99,795మంది గాయపడ్డారు. ఉత్తర గాజాలో పరిస్థితి బీభత్సంగా వుందని యుఎన్ఆర్డబ్ల్యుఎ అధికారి వ్యాఖ్యానించారు. అనూహ్యమైన, భయానకమైన పరిస్థితులను వారు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 12మాసాల నుంచి నిరంతరంగా కొనసాగుతున్న దాడులు, పదేపదే ఒకచోట నుండి మరోచోటకు తరలింపులు, ఖాళీ చేయడం, వరుస దాడుల కారణంగా అస్తవ్యస్థమైన ప్రజా జీవనం, ప్రాణ, ఆస్తి నష్టం, విధ్వంసం, ఆహారం, నీరు లేని దారుణమైన పరిస్థితులతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల ప్రణాళికా విభాగం డైరెక్టర్ శామ్ రోస్ వ్యాఖ్యానించారు. గత రెండు వారాల్లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయన్నారు. గాజాలో దక్షిణ, ఉత్తర, సెంట్రల్ ప్రాంతాలన్నీ లక్ష్యాలుగా మారాయన్నారు. బలవంతంగా ఇళ్లనుండి, శిబిరాల నుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారని అన్నారు. ఒకపక్క అటూ ఇటూ కదలకుండా వీల్లేని పరిస్థితులను సృష్టిస్తూ మరోపక్క శరణార్థ శిబిరాలపై వరుస దాడులకు దిగడంతో ప్రజలకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 17 రోజుల పాటు ఆహారం, నీరు, మందులు, సహాయం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందని డేర్ అల్ బాలా కి చెందిన హింద్ ఖౌదరి తెలిపారు. ఉత్తర గాజాకు ఏమీ రానివ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత దారుణాలు నెలకొన్న పాలస్తీనియన్లు తమ పోరాటాన్ని, ప్రతిఘటనను ఆపలేదన్నారు. ఎక్కడా సురక్షితమైన ప్రాంతమంటూ లేకుండా పోయిందన్నారు. దక్షిణ లెబనాన్ గ్రామంలో ఇజ్రాయిల్ ఆర్మీ ఇండ్లను పేల్చివేసింది. భీకరంగా దాడులు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో ముందుకు చొచ్చుకుపోవడానికి ఇజ్రాయిల్ బలగాలు ప్రయత్నిస్తున్నాయని లెబనాన్ అధికార వార్తా సంస్థ తెలిపింది. గ్రామ శివార్లలో ఇజ్రాయిల్ ట్యాంకులు కనిపిస్తున్నాయని పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మధ్య ప్రాచ్యంలో పర్యటన ప్రారంభించారు. గాజాలో దాడులను ఆరంభించిన తర్వాత ఇది 11వసారి పర్యటించడం. ఇజ్రాయిల్ సహా ఇతర ప్రాంతీయ నేతలతో ఆయన చర్చలు జరుపుతారు. కాల్పుల విరమణ ప్రాముఖ్యతను తెలియజేస్తారని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

# వట్టి బెదిరింపులేనా..




ఇది కనివిని ఎరుగని కథ. వారంరోజుల్లోనే మన విమానాలకు శతాధికంగా బాంబు బెదిరింపు కాల్స్... వివిధ జాతీయ, అంతర్జాతీయ విమానయాన సంస్థలకు చెందిన పలు విమానాలను అర్ధంతరంగా దింపాల్సి రావడం, దారి మళ్ళించడం, చివరకు ఫైటర్ జెట్ల రక్షణ మధ్య తీసుకువెళ్ళాల్సి రావడం జరిగింది. ఈ-మెయిల్, సోషల్ మీడియా అజ్ఞాత పోస్టుల బెదిరింపులతో భారత వైమానిక రంగం ఉలిక్కిపడింది. ఏ బెదిరింపు వచ్చినా నిశితంగా పరీక్షించి, జాగ్రత్త చేపట్టాలన్నది నిబంధన కావడంతో విమానయాన పరిశ్రమపై తాజా బెదిరింపుల ప్రభావం అంతా ఇంతా కాదు. ఖలిస్తానీ తీవ్రవాది గురుపథ్‌వంత్ సింగ్ పన్నూ సైతం ఎయిరిండియా విమానంపై దాడి చేస్తామనీ, నవంబర్ 1-19 మధ్య ఎయిరిండియాలో ప్రయాణించవద్దనీ హెచ్చరించడంతో కథ కొత్త మలుపు తిరిగింది. పెరుగుతున్న భద్రతా సమస్యలపై విమానయాన శాఖ మల్లగుల్లాలు పడుతోంది. బెదిరింపులకు పాల్పడినవారిపై తీవ్ర శిక్షలు విధించేలా చట్టంలో మార్పులు చేయాలనీ, దోషుల్ని విమానయానం నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని భావిస్తున్నామనీ కేంద్ర మంత్రి మాట. భవిష్యత్తుకు పనికొచ్చే ఆ చర్యల మాటెలా ఉన్న వర్తమానంలో తక్షణ మార్గాంతరమేమిటన్నదే ఇప్పుడు ప్రశ్న. 2014 - '17 మధ్య అంతా కలిపి 120 బాంబు బెదిరింపులే రాగా, ఇప్పుడు ఒక్కవారంలోనే 100కు పైగా బెదిరింపులు రావడం గమనార్హం. విమానాల దారి మళ్ళింపు, తక్షణ ల్యాండింగ్ వల్ల అయ్యే ఇంధన వృథా ఖర్చు, వగైరాలతో ప్రతి బెదిరింపు కాల్ వల్ల ఎయిర్‌లైన్స్‌కు రూ. 3 కోట్ల పైగా నష్టమట! ప్రయాణికుల్లో భయాందోళనల్ని పెంచడంతో పాటు ప్రయాణంలో ఆలస్యంతో కీలకమైన పనులు దెబ్బతినడం లాంటివి సరేసరి. రద్దీ ఎక్కువగా ఉండే పండగ సీజన్ కావడంతో కష్టం, నష్టం ఎక్కువ. ఒక్క వారంలోనే వంద బెదిరింపులు వచ్చాయంటే భద్రతా వ్యవస్థలు, సైబర్ సెక్యూరిటీలు ఏం చేస్తున్నట్టు? ఇప్పటి వరకు ఒక మైనర్‌నీ, అతని తండ్రినీ మాత్రమే అరెస్ట్ చేసినట్టు వార్త. నింది తుల్ని వేగంగా కనిపెట్టి, కఠినచర్యలకు ఎందుకు దిగడం లేదు? అయితే ముష్కరులు, తీవ్రవాదులు వర్చ్యువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌ల ద్వారా ఈ నకిలీ బెదిరింపు కాల్స్ చేస్తున్నారు. దాంతో, వారున్న లొకేషన్ కనిపెట్టలేని పరిస్థితి.

ఈ సవాలును అధిగమించేందుకు మార్గాలు అన్వేషించాలి. నిజానికి, విమాన సర్వీసులకే కాదు... కొద్ది నెలలుగా రైల్వేలకూ ఈ బెడద తప్పడం లేదు. రైల్వే ట్రాకుల మీద రాళ్ళు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్ నింపిన సీసాల లాంటివి దుండగులు పెడుతున్న ఘటనలు చూస్తున్నాం. ఆ మధ్య అనేక చోట్ల వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను లక్ష్యంగా చేసుకొని రాళ్ళు విసిరిన ఉదంతాలూ చూశాం. ఈ చర్యల వెనుక పెద్ద పన్నాగమే ఉందని విశ్లేషకుల మాట. దేశంలో విమానయాన రంగం వేగంగా దూసుకుపోతోంది. ఒక్క 2023లోనే 15.2 కోట్ల మంది దేశంలో విమానయానం చేశారు. అలాంటిది... ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారత వైమానిక రంగాన్నీ, రైల్వేలనూ గనక అప్రతిష్ఠ పాల్జేస్తే, ఆర్థిక నష్టంతో పాటు భూమి మీదైనా, ఆకాశంలోనైనా సురక్షితంగా ప్రయాణం చేయలేమనే భీతిని దేశ, విదేశీ ప్రయాణికుల్లో పెంచాలన్నది కుట్ర. భయం పెంచి, ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి విద్రోహ చర్యలను తక్షణం అరికట్టాలి. చిత్రమేమిటంటే, ఐరోపా గగనతలంలోనూ భారత విమానయాన సంస్థలకు బెదిరింపులు వస్తున్నాయి. భారత ప్రభుత్వం, గూఢచర్య వ్యవస్థలు ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకుంటే పెను ప్రమాదమే! భారత్‌కు తీరని నష్టం కలిగించడమే ధ్యేయంగా పెట్టుకొన్న ఖలిస్తానీ తీవ్రవాది గురుపథ్‌వంత్ సింగ్ పన్నూ ఎయిరిండియా విమానాలను పేల్చేస్తామంటూ గత ఏడాది నవంబర్ లోనూ ఇలానే బెదిరింపులకు దిగాడు. అతను, అతని అనుచరుల ఆనుపానులు, దుశ్చర్యలు తెలిసినప్పటికీ అమెరికా గూఢచారి వ్యవస్థ ఎఫ్‌బీఐ లాంటివి కళ్ళు మూసుకొని, వారిని కాపాడుతూ వస్తుండడమే విషాదం. మరోపక్క దేశీయ విమానాల్లో సిక్కు ప్రయాణికులు కృపాణాలతో ప్రయాణించడాన్ని నిరోధించేందుకు సుప్రీమ్ కోర్టు సైతం నిరాకరించడంతో, పన్నూ లాంటి వారు దాన్ని అవకాశంగా తీసుకొంటే కష్టమే. ఈ ఖలిస్తానీ తీవ్రవాదులు ఒకటికి రెండు తీవ్రవాద బృందా లను కలుపుకొనిపోతే పెను ప్రమాదమే. దాదాపు పాతికేళ్ళ క్రితం 2001 సెప్టెంబర్ 11న తీవ్ర వాదులు విమానాల హైజాక్‌తో అమెరికాలోని ప్రపంచ వాణిజ్య కేంద్రం జంట భవనాల కూల్చి వేతతో సహా 3 వేల మంది మరణానికి కారణమైన '9/11' ఘటనను విస్మరించలేం. ఈ పరిస్థితుల్లో ఈ ముష్కరమూకలకు పరోక్షంగా అండగా నిలుస్తున్న అమెరికా, కెనడాలకు పరిస్థితిని వివరించి, దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకొనే దిశగా భారత ప్రభుత్వం కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలి. మన ప్రయాణ వ్యవస్థలతో పాటు పౌరుల భద్రత అత్యంత ప్రధానమని తెలియజెప్పాలి. అవసరమైతే అంతర్జాతీయ న్యాయస్థానాన్నీ, ఐరాస భద్రతా మండలినీ ఆశ్రయించాలి. అదే సమయంలో కొద్దివారాల పాటు టెక్నాలజీని తమ చేతుల్లోకి తీసుకోవడం వల్లే ముష్క రులు '9/11' ఘటనకు పాల్పడగలిగారని మర్చిపోరాదు. సాంకేతికంగా ముష్కర చేష్టలకు వీలు కల్పించే ట్రాన్సీవర్స్ లాంటి సాంకేతిక సామగ్రిని ఆన్‌లైన్‌లో అమ్మడాన్ని తక్షణం నిషేధించడం అవసరమని నిపుణుల సూచన. అన్నిటి కన్నా ముఖ్యంగా యుద్ధ ప్రాతిపదికన మన విమాన, రైల్వే భద్రతా వ్యవస్థలను పునఃపరిశీలించి, సరికొత్త సవాళ్ళకు అనువుగా పటిష్ఠం చేయాలి. అత్యవసర పరిస్థితిలో అనుసరించాల్సిన ప్రామాణిక ఆచరణ విధానాలను (ఎస్‌ఓపీ) సిద్ధం చేయాలి. అదే సమయంలో అన్ని ఎయిర్‌లైన్స్, వివిధ దేశాల వైమానిక రంగాలు ఒక్కటై, సమాలోచనలు జరపాలి. పెరుగుతున్న ముప్పును పరస్పర సహకారం, సమన్వయంతో ఎలా ఎదుర్కోవాలో చూడాలి.

### ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు తమ్ముళ్ల ఆవేదన.. ఫోకస్ పెట్టిన సీఎం..




**అమరావతి,:** ఏపీలో తిరుగులేని మెజార్టీతో ఏపీలో అధికారాన్ని చేపట్టింది కూటమి.. మూడు పార్టీలు కలిసి పోటీ చేసి.. 164 స్థానాలను కైవసం చేసుకుంది.. టీడీపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది.. ఇంత మెజార్టీ స్థానాలను గెలచుకున్నామన్నా ఆనందం పార్టీ ముఖ్యనేతల్లో కనిపించడంలేదట.. పదవులు లేకపోవడంతో అనుచరుల వద్ద తలెత్తుకోలేకపోతున్నామని వారు మధనపడుతున్నారని ప్రచారం జరుగుతోంది.. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేసి.. భారీ విజయాన్ని స్వంతం చేసుకున్నాయి.. పొత్తుల వల్ల టీడీపీ సినియర్ నేతలు టిక్కెట్ కోల్పోవాల్సి వచ్చింది.. చంద్రబాబు రంగంలోకి దిగి వారి అలకలు, బుజ్జగింపులతో కొద్దిరోజులు అధిష్టానం తలలుపట్టుకున్నా.. క్రమంగా అది తగ్గి.. అభ్యర్దుల గెలుపుకోసం అసంతృప్తులు పనిచేస్ స్థాయికి వచ్చింది..చివరికి అభ్యర్దులు గెలిచారు.. ఇంత వరకు బాగానే ఉన్నా.. అస్సలు కథ ఇప్పుడే మొదలైంది.. చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో కూడా చాలా మంది నేతలు టిక్కెట్లను త్యాగం చేశారు.. పార్టీ పవర్ లోకి వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందని నేతలు భావించారు.. కానీ నామినెటెడ్ పదవుల భర్తీలో సీనియర్లుకు ప్రాధాన్యత దక్కలేదు.. వారి త్యాగాలను అధిష్టానం గుర్తించలేదని కృష్ణాజిల్లా సీనియర్లు ఆవేదన చెందుతున్నారట.. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ జిల్లాలో 16 అసెంబ్లీ స్థానాలుంటే.. 13చోట్ల నేరుగా పోటీ చేసి గెలిస్తే.. రెండు చోట్ల బిజేపీ, ఒక చోట జనసేనపోటీ చేసి గెలిచాయి.. మైలవరం నుంచి మూడు సార్లు పోటీ చేసిన గెలిచిన దేవినేని ఉమాకు ఈసారి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు.. ఆయన స్థానంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణప్రసాద్ కు చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు.. పవర్ లోకి వచ్చిన తర్వాత ఉమాకు నామినెటెడ్ పదవి దక్కతుందని భావించినా..ఇంత వరకు ఏమీ దక్కలేదు.. ఆయన మాత్రం పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గానే ఉన్నారు.. మరోనేత పెమ్మసాని సుబ్బారావు అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.. కృష్ణాజిల్లాలోని సీనియర్ నేతలందరూ రెండో లిస్ట్ కోసం ఎదురుచూస్తున్నారు.. తమ త్యాగాలను చంద్రబాబునాయుడు గుర్తించి.. తమకు ప్రాధాన్యత కల్గిన పదవి ఇస్తారని సీనియర్లు ఆశతో ఎదురుచూస్తుంటే..మరికొందరు మాత్రం పార్టీ పవర్ లోఉన్నా.. తమకు ప్రయార్టీ కరువైందని లోలోనా మధనపడుతున్నారట.. మొత్తంగా కృష్ణాజిల్లా నేతలను సీఎం గుర్తిస్తారో లేదో చూడాలి..

### హిందూ దేవాలయాలపై దాడుల విషయంలో

## ప్రభుత్వం పట్టించుకోవడం లేదు..



**హైదరాబాద్, :** హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులపై గవర్నర్, డీజీపీలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీని వెనుక ఎవరు ఉన్నారో ఇప్పటికీ బయట పెట్టలేదని అన్నారు. ముత్యాలమ్మ గుడి విషయంలో ప్రశాంతంగా ర్యాలీ నిర్వహించాము.. కొంతమంది బయట వాళ్ళు వచ్చి చెప్పులు వేశారు.. తమ వాళ్ళపై విచక్షణ రహితంగా లాఠీ ఛార్జ్ చేశారని తెలిపారు. సీఎం.. కొట్టిన పోలీసులకే సపోర్ట్ చేస్తూ మాట్లాడారని అన్నారు. హత్యయత్నం కేసులు పెట్టారని పేర్కొన్నారు. హిందూ సంస్థలు, బీజేపీ ప్రజల క్షేమాన్నే కోరుకుంటుందని ఈటల రాజేందర్ చెప్పారు. రేవంత్ రెడ్డికి ఎందుకు ఇంత ద్వేష భావం.. ప్రశ్నిస్తే మతోన్మాదులుగా, ద్రోహులుగా చిత్రీకరిస్తారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మతకల్లోలాలు జరిగిన ఘటనలు అనేకం ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఓట్ల రాజకీయం కోసం ఆలయంలో దాడిచేసిన వారిని పట్టుకునే దమ్ములేక శాంతియుత ర్యాలీ చేసిన వారిని అరెస్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్లిపర్ సెల్స్ ఉన్నాయని, రోహింగ్యాలు ఉన్నారని కేంద్రం హెచ్చరికలు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నివారించలేకపోతుందని వ్యాఖ్యానించారు. టెర్రరిస్టులు ఎవరు..? రెచ్చగొట్టేవారు ఎవరు..? సంఘ విద్రోహ శక్తులు ఎవరో తేల్చాలని ఎంపీ తెలిపారు. హిందువుల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో రేవంత్ విఫలమయ్యారు.. అన్ని వర్గాల క్షేమం కోసం.. సమాజ హితం కోసం పనిచేయాలని ప్రభుత్వానికి చెబుతున్నానని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే బీజేపీ పనిచేస్తోంది.. రక్తపాతాన్ని, దుర్మార్గాన్ని ఏ మత పెద్దలు అంగీకరించరన్నారు. హిందూ కార్యకర్తల అరెస్టలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నాం.. చేతులు ముడుచుకొని కూర్చోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి వస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు.

### గ్రామ సభలో రైతులకు పొలం రీ సర్వే సమస్యలకు అర్జీలు



సి.బెళగల్ **(పబ్లిక్ వాయిస్):** సి.బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామ పరిధిలో గత ప్రభుత్వంలో జరిగిన భూమి రీ సర్వే వలన ఎక్కువ తక్కువ విస్తీర్ణాలు రైతులకు పోయిన సంవత్సరంలో జరిగిన భూ రీ సర్వేలో 70 శాతం మందికి తప్పులు జరిగినాయి. రైతులకు భూమి వివరాలు ఎవరికైతే తప్పుగా నమోదయి ఉంటే వారు మాత్రమే అర్జీ ఇవ్వాలని తహసిల్దారు గారు మాట్లాడారు. భూమి వివరాలు తప్పుగా నమోదైన వారు ఆధార్ కార్డు , భూ డాక్యుమెంట్, పాత పాస్ పుస్తకము జతచేసి అర్జీ రూపంలో తహసిల్దార్ గారికి ఇస్తే మీ యొక్క సమస్యను పరిష్కరిస్తామని వీఆర్వో సోమేశ్ యాదవ్ తెలిపారు. ఈ గ్రామ సభకు తహసిల్దార్ టి శ్రీనివాస్ రెడ్డి, ఉప తహసిల్దార్ పురుషోత్తముడు, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు సింధు, గ్రామ రెవెన్యూ అధికారులు సోమేశ్, శ్రీనివాసులు, గౌరీ తదితర విఆర్వోలు మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.

### 14 మంది మట్కా బీటర్లు అరెస్ట్ వారి వద్ద నుంచి నగదు స్వాధీనం



తాడిపత్రి (పబ్లిక్ వాయిస్): తాడిపత్రి టౌన్ సిఐ సాయి ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి పట్టణములో గంజాయి మరియు మట్కా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘాను పెట్టడం జరిగిందని అందులో బాగముగా పట్టణంలోని గాంధీకట్ట మరియు శివాలయం టెంపుల్ తాడిపత్రి టౌన్లలో మట్కా బిటర్ల పై దాడులు నిర్వహించి 14 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు లక్షల పంతొమ్మిది వేల రూపాయల నగదు ను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరిగినది ఈ దాడుల్లో తాడిపత్రి టౌన్ సిఐ సాయి ప్రసాద్ తన సిబ్బందితో పాటు దాడులు నిర్వహించి 14 మందిని అరెస్ట్ చేసి వారిపై కేసులు నమోదు చేయడమైనదని సిఐ తెలిపారు

# 'మహా' ఎన్నికలు.. కొంకణే కీలకం

### తీర ప్రాంతంపై 'మహా' పార్టీలన్నింటి కన్ను
### నాలుగో వంతు అసెంబ్లీ స్థానాలకు నెలవు
### అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆ ప్రాంతమే నిర్ణాయకం
### ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట
### నేడు 'సేన'ల సమరాంగణం




నేషనల్ డెస్క్:కొంకణ్.. మహారాష్ట్రలో రాజధాని ముంబై నుంచి సింధుదుర్గ్ దాకా విస్తరించిన సువిశాల తీరప్రాంతం. నాలుగో వంతు అసెంబ్లీ స్థానాలతో ప్రతి ఎన్నికల్లోనూ ఫలితాలను శాసిస్తూ వస్తున్న ప్రాంతం కూడా. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, విపక్ష ఎంవీఏ కూటముల భాగ్యరేఖలను కొంకణే నిర్దేశిస్తుందని భావిస్తున్నారు. అసెంబ్లీ స్థానాలపరంగా రాష్ట్రంలో కొంకణే అతి పెద్ద ప్రాంతం. మొత్తం 288 స్థానాల్లో 75 సీట్లు అక్కడే ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటైన కొంకణ్ అనంతరం శివసేనను ఆదరించింది. ఈ ఎన్నికల్లో శివసేనలోని రెండు వైరి వర్గాల ఆధిపత్య పోరుకు వేదికగా మారింది. కొంకణ్‌లోని 75 అసెంబ్లీ స్థానాల్లో ఏకంగా 36 సీట్లు ఒక్క ముంబై మహానగర పరిధిలోనే ఉండటం విశేషం. శివసేన (షిండే) సారథి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్వస్థలమైన థానే కొంకణ్ ప్రాంత పరిధిలోకే వస్తుంది. దాంతో ఇక్కడ ఉద్ధవ్ సారథ్యంలోని శివసేనపై ఆధిపత్యం చూపి సత్తా చాటడం ఆయనకు కూడా ప్రతిష్టాత్మకంగా మారింది. ఒకప్పుడు ముంబై నుంచి వలస వెళ్లేవారు పంపే మొత్తాలపై ఆధారపడ్డ కొంకణ్‌లో కొన్నేళ్లుగా పరిస్థితి మారింది. చేపలు, మామిడి, కాజు తదితరాల ఎగుమతితో ఈ ప్రాంతం స్వయంసమృద్ధి సాధించింది. యువత వలసలకు స్వస్తి చెప్పి సొంత వ్యాపారాలతో స్థానికంగానే రాణిస్తున్నారు. వాయు, రైలు మార్గాలు ఇతోధికంగా పెరిగాయి. పర్యాటక ఆకర్షణలకు కూడా కొంకణ్ నెలవుగా మారింది.

#### కమ్యూనిస్టులకు చెక్ పెట్టి...

ముంబై, పరిసర ప్రాంతాల్లోని నూలు మిల్లులు, ఇతర కర్మాగారాల్లో కమ్యూనిస్టులు చాలాకాలం పాటు గణనీయమైన శక్తిగా వెలుగొందారు. 1980ల్లో శివసేన ఆవిర్భావంతో పరిస్థితులు మారాయి. తొలుత కాంగ్రెస్ మద్దతుతో వారి ఆధిపత్యానికి గండి కొట్టిన సేన, ఆ తర్వాత కాంగ్రెస్‌కు కూడా చెక్ పెట్టి కొంకణ్ అంతటా ప్రబల శక్తిగా ఎదిగింది. 1990ల నాటికి బీజేపీతో జట్టు కట్టి హిందూత్వవాదంతో మహారాష్ట్రవ్యాప్తంగా హవా చెలాయించింది. 1995కల్లా బీజేపీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. 1999లో రాజకీయ దిగ్గజం శరద్ పవార్ కాంగ్రెస్‌ను వీడి ఏర్పాటు చేసిన ఎన్సీపీ కూడా కొంకణ్‌లో పోటీదారుగా మారింది. అలా ఈ ప్రాంతంలో మరోసారి రాజకీయ పునరేకీకరణ జరిగింది. అయితే 2014 నుంచీ పరిస్థితి మారుతూ వస్తోంది. మోదీ మేనియా సాయంతో ముంబై, పరిసర ప్రాంతాల్లో బీజేపీ బాగా పుంజుకుంటూ వచ్చింది. ప్రస్తుతం మొత్తం మహారాష్ట్ర తీర ప్రాంతంలోనూ కాషాయ పార్టీ హవా కన్పిస్తోంది. ఆగర్భ శత్రువులైన శివసేన, కాంగ్రెస్ 2019 ఎన్నికల ఫలితాల అనంతరం అనూహ్య పరిస్థితుల్లో చేయి కలపడం, ఎన్సీపీతో కలిసి మహావికాస్ అగాఢీ (ఎంవీఏ) పేరిట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కొంకణ్ రాజకీయ ముఖచిత్రం మరోసారి మారిపోయింది. శివసేన అసంతృప్త నేత షిండే బీజేపీ మద్దతుతో పార్టీని చీల్చడమే గాక ఎంవీఏ సంకీర్ణాన్ని కూలదోసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అలా శివసేన కాస్తా షిండే, ఉద్ధవ్ (యూబీటీ) వర్గాలుగా చీలింది. అనంతరం అజిత్ పవార్ కూడా ఎన్సీపీని చీల్చి ప్రభుత్వంలో చేరారు. నాటినుంచీ శరద్ పవార్ వర్గం ఎన్సీపీ (ఎస్పీ)గా కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో పైచేయి సాధించి తమదే నిజమైన పార్టీగా నిరూపించుకోవడం ఈ నాలుగు వర్గాలకూ కీలకంగా మారింది. అలా వీరందరికీ కొంకణ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది.

#### పట్టణ ప్రాబల్య ప్రాంతం

మహారాష్ట్రలో అత్యంత పట్టణీకరణ, పారిశ్రామికీకరణ జరిగిన ప్రాంతంగా కొంకణ్ తీరం గుర్తింపు పొందింది. సింధుదుర్గ్ నుంచి ముంబై దాకా విస్తరించిన కొంకణ్ పరిధిలో పాల్ఘార్, థానే, రాయ్‌గఢ్, రత్నగిరి జిల్లాలున్నాయి. ఇక్కడ 75 అసెంబ్లీ స్థానాలతో పాటు 12 మంది లోక్‌సభ స్థానాలున్నాయి. గిరిజన ప్రాబల్య పాల్ఘర్‌లో 6, థానేలో 18, రాయ్‌గఢ్, సింధుదుర్గ్, రత్నగిరిల్లో కలిపి 15 అసెంబ్లీ స్థానాలున్నాయి. మిగతా 36 స్థానాలు ఒక్క ముంబై మహానగరంలోనే ఉన్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిని ఈ ప్రాంతమే ఆదుకుంది. శివసేన (షిండే), బీజేపీ, ఎన్సీపీ కూటమికి ఏడు స్థానాలు దక్కాయి. నానాటికీ విపరీతంగా పెరిగిపోతున్న జనాభా, గృహ వసతి, పేదరికం, మౌలిక సదుపాయాల లేమి వంటివి ఇక్కడ ప్రధాన సమస్యలు. కొంకణ్‌పై కోల్పోయిన పట్టును ఈసారి ఎలాగైనా సాధించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది.

#### మిగతా ప్రాంతాల్లో...

మహారాష్ట్రలో విదర్భ (62 అసెంబ్లీ సీట్లు), మరాఠ్వాడా (46), ఆనియన్ బెల్ట్‌గా పేరొందిన ఉత్తర మహారాష్ట్ర (47), పశ్చిమ మహారాష్ట్ర (58) ప్రాంతాల్లోనూ అధికార, విపక్ష కూటముల మధ్య గట్టి పోరు నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులు కింగ్‌మేకర్లుగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఎందుకంటే ఈసారి రాష్ట్రవ్యాప్తంగా బరిలో ఉన్న స్వతంత్రుల సంఖ్య భారీగా పెరిగింది. వారిలో కనీసం 30 మంది దాకా నెగ్గడం ఖాయం. చివరికి ప్రభుత్వ ఏర్పాటులో వారే కీలకంగా మారతారు" అని మాజీ సీఎం ఛగన్ భుజ్‌బల్ అభిప్రాయపడ్డారు.

# అమడగూరు మండలంలోపొంగి పొర్లుతున్న చెరువులు!

### రోడ్లు దెబ్బతినడంతో వాహనాలు రాకపోకలు నిలిపివేత
### వరి,వేరుశనగ, మొక్కజొన్న పంటలు నేలపాలు!



మడగూరు **(పబ్లిక్ వాయిస్):** ఆమడగూరు మండలంలో సోమవారం రాత్రి కురిసిన కుండ పోత వర్షానికి చెరువులు,వాగులు,వంకలు పొంగి పొర్లుతుండడంతో కదిరి బాగేపల్లి, చింతామణి కి వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రవేట్ బస్సులు సైతం రాకపోకలు నిలిచిపోయాయి.ఆమడగూరు మీదుగా కర్ణాటక కు వెళ్లే బస్సులు ఆమడగూరు చెరువు ఉప్పొంగి ప్రధాన రోడ్డుపై మరవ పోవడంతో ఆంధ్ర కర్ణాటక బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉంటే ఆమడగూరు చెరువు సమీపంలోనే తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ అధికారి కార్యాలయం, ఐకెపి కార్యాలయాలు ఈ మరవ దాటుకునే కార్యాలయాలకు ఉద్యోగులు ఇటు ప్రజలు వెళ్లాల్సి ఉంది .




అయితే మరువ ప్రభావం ఎక్కువగా ఉండటంతో అధికారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇకపోతే రైతులు అష్ట కష్టాలు పడి పంటల సాగు కోసం అప్పుచేసి పంటలు సాగు చేస్తే తీరా పంట చేతికొచ్చే సమయంలో వర్షానికి నేలపాలయ్యాయని రైతులు లబోదిబ్బమంటున్నారు. మండలంలో వరి, వేరుశనగ పంటలు భారీ వర్షానికి వరి పంట, వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ అప్పు చేసి మరి పంటలు సాగు చేస్తే చేతికందే సమయంలో భారీ వర్షానికి పంటలు నేలపాలయ్యాయని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే పంటనష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలో అమడగూరు, పేరవాండ్లపల్లి, కొత్తపల్లి, గాజులపల్లి, తుమ్మల పులుకుంటపల్లి, తదితర చెరువులు పొంగి పొర్లడంతో ఆయా గ్రామ ప్రజలు బయటకు రావడానికి అష్ట కష్టాలు పడ్డారు. చెరువలు వద్ద చిన్నారులును వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని తహసిల్దార్ రామనాథరెడ్డి కోరారు. అనంతరం గ్రామాలకు ఆనుకొని ఉన్న ఛెరువులు వంకలు చాలా నీటితో ప్రమాదకరంగా మారుతున్నాయని చెరువుల దగ్గరికి ఎవరు కూడా వెళ్లకూడదని అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి తగు సూచనలు చేశారు. అలాగే పూలకుంట్లపల్లి, గాజులపల్లి చిన్నగానిపల్లి, ఆకుల వారి పల్లి గ్రామాలలో రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారి వాహనాల ప్రమాదాలకి గురవుతున్నారని నెలలు గడుస్తున్న ఇంతవరకు రోడ్డు మరమ్మతులు చేపట్టని పరిస్థితి నెలకొందని ఈ వర్షాల ప్రభావంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు.

# బీరుట్ విధ్వంసమే లక్ష్యమా



గాజాలో సుమారు 40 వేల మందిని పొట్టనబెట్టుకున్న ఇజ్రాయెల్, ఇప్పుడు లెబనాన్ రాజధాని బీరుట్‌పై పడింది. నేరుగా బాంబు దాడులకు పాల్పడుతూ రోజూ కొన్ని వందల మందిని హతమారుస్తోంది. ఉగ్రవాదుల ఏరివేత పేరిట జరుగుతున్న ఈ జనహననాన్ని అడ్డుకునే నాథుడెవరూ కనుచూపు మేరలో కనిపించడం లేదు. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను డ్రోన్ దాడిలో హతమార్చాక, హెజ్బొల్లాను సర్వనాశనం చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు రెట్టించిన ఉత్సాహంతో ప్రకటించారు. ముఖ్యంగా హెజ్బొల్లాకు ఆర్థిక వనరులు సమకూర్చిపెట్టే 'అల్ ఖర్ద్ అల్ హసన్' అనే గ్రే మార్కెట్ బ్యాంక్‌ను దెబ్బకొట్టడం ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 30కి పైగా బ్రాంచీలు కలిగిన ఈ సంస్థకు, ఒక్క బీరుట్‌లోనే సగానికి పైగా శాఖలు ఉన్నాయి. వీటిపై దాడులకు ఉపక్రమించిన నెతన్యాహు, హెజ్బొల్లాకు ఆర్థిక సహకారం అందజేస్తున్న సంస్థలకు సమీపంలో ఉన్నవారు తక్షణమే ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశారు. దీంతో భీతిల్లిన బీరుట్ ప్రజానీకం పిల్లాపాపలతో సురక్షిత ప్రదేశాలకు బయల్దేరుతుండగా, వారికి తగిన వ్యవధి అయినా ఇవ్వకుండా బాంబు దాడులు మొదలు పెట్టడం ఇజ్రాయెల్ తెంపరితనానికి నిదర్శనం. గాజాలో హమాస్ పైన, లెబనాన్‌లో హెజ్బొల్లా పైన విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్, ఈక్రమంలో వేలాది అమాయక ప్రజలు కన్నుమూస్తున్నా ఏమాత్రం పట్టనట్టు వ్యవహరించడం శోచనీయం. పశ్చిమాసియాలో తలెత్తిన ఎన్నో యుద్ధాలలో పైచేయి సాధించిన చరిత్ర కలిగిన ఇజ్రాయెల్ తిరుగులేని విధంగా రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, శత్రువులెవరూ తనపై తేరిపారి చూసేందుకు కూడా భయపడే విధంగా ఎదిగింది. అయితే తాజాగా ఇజ్రాయెల్ అమలు చేస్తున్న యుద్ధ వ్యూహాలు బెడిసికొట్టే విధంగా ఉండటమే ఇక్కడ ఆశ్చర్యకరం. హమాస్, హెజ్బొల్లా అగ్రనేతలను పథకం ప్రకారం హతమార్చి, వాటి వెన్ను విరచాలన్న ఇజ్రాయెల్ పథకం పారేటట్లు కనిపించడం లేదు. వెస్ట్ బ్యాంక్‌లో హమాస్ మిలిటరీ వింగ్ నేత సలేహ్ అల్ అరౌరీను జనవరి 2న బీరుట్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. హమాస్‌కే చెందిన మరో అగ్రనేత ఇస్మాయిల్ హనియేను ఇరాన్ రాజధాని టెహరాన్‌లో జులై 30న హతమార్చింది. అదే రోజు రాత్రి హెజ్బొల్లా మిలిటరీ కమాండర్ ఫౌద్ షుక్ర్‌ను బాంబు దాడి జరిపి చంపింది. ఆ తరువాత దాడుల ఉధృతిని పెంచి పలువురు హెజ్బొల్లా అగ్రనేతలను హతమారుస్తూ వస్తోంది. తాజాగా యాహ్యా సిన్వర్‌ను సైతం మట్టుబెట్టింది. అయితే వీటివల్ల ఉగ్రవాదం సద్దుమణుగుతుందనుకోవడం భ్రమ మాత్రమే. అణచివేతలపై తిరుగుబాటు చేసే లక్ష్యంతో హమాస్, హెజ్బొల్లా సంస్థలు ఆవిర్భవించాయి. కేవలం అగ్రనేతలను హతమార్చినంత మాత్రాన అవి తుడిచిపెట్టుకుపోతాయనుకోవడాన్ని రాజకీయ విశ్లేషకులు సైతం తప్పుపడుతున్నారు. దాడులు ఆగిన మరుక్షణం ఉగ్రవాదం మళ్లీ ఊపిరి పోసుకుంటుంది. ఉగ్రవాదులకు అఫ్ఘానిస్తాన్ కేంద్ర స్థావరంగా మారిందంటూ ఆ దేశాన్ని బాంబుదాడులతో ధ్వంసం చేసి, అల్‌ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన అమెరికా, చివరకు సాధించిందేమిటి? తిరిగి ఆ దేశాన్ని తాలిబన్ల చేతిలో పెట్టి తాను తప్పుకుంది. ఇప్పుడు తాలిబన్ల పాలనలో అక్కడి ప్రజలు కనీస సౌకర్యాలు సైతం మృగ్యమై దీనస్థితిలో జీవనం గడుపుతున్నారు. కేవలం స్వల్ప రాజకీయ ప్రయోజనాలను ఆశించి సాగిస్తున్న ఈ దమనకాండకు ఇకనైనా స్వస్తి పలకాలి. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నా, బందీలను విడిపించుకోవాలన్నా చర్చలే సరైన పరిష్కార మార్గమని ఇజ్రాయెల్ ఇకనైనా గుర్తెరగాలి. బందీలను విడుదల చేస్తే తక్షణమే యుద్ధం ఆగుతుందని నెతన్యాహు చేసిన ప్రకటన నమ్మకం కలిగించేలా లేదు. హమాస్, హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థలను తుదముట్టిస్తానంటూ నెతన్యాహూ చేస్తున్న ప్రకటనలు ప్రజలను మభ్యపెట్టడానికేనంటూ ఆ దేశ సైనిక రియర్ అడ్మిరల్ జనరల్ స్వయంగా వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా గమనార్హం. ఉగ్రవాదుల ఏరివేత పేరిట సాగిస్తున్న యుద్ధంలో అమాయక ప్రజలు సమిధలుగా మారుతున్నా సభ్యదేశాలు మౌనం వహించడాన్ని చూస్తుంటే మనం నాగరిక ప్రపంచంలోనే ఉన్నామా అనే అనుమానం కలగకమానదు. బందీల విడుదలే తన ప్రధాన ధ్యేయమైతే, ఇకనైనా చర్చల ప్రక్రియకు సహకరించడం ద్వారా ఇజ్రాయెల్ తన నిజాయితీని నిరూపించుకోవాలి.

# పేదరికాన్ని గణించడం ఇలానా




'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం. ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను- ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి.

ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్థరహితం కాదా ?

మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011-ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. ఉదాహరణకి: నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు. అందుకోసం ప్రజలు తమ తిండి ఖర్చులను సైతం తగ్గించుకోవలసి వస్తోంది. పిల్లల చదువు నిమిత్తం చేసే ఖర్చుకు కూడా అటువంటి ప్రాధాన్యతే ఉంటుంది.

ఈ రెండు సేవలనూ ప్రైవేటు రంగం నుండి పొందవలసి వస్తున్నందున భారతదేశంలో అత్యధిక కుటుంబాలలో తమకున్న బంగారాన్ని, ఇల్లును, లేదా పొలాన్ని అమ్ముకునో, తాకట్టు పెట్టో సర్దుబాటు చేసుకోడం సర్వసాధారణం అయిపోయింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో మరీ ఎక్కువగా జరుగుతోంది. దాని ఫలితంగా ఆ కుటుంబాల ఆహార వినియోగంలో తీవ్ర మార్పులు వచ్చాయి. తిండి ఖర్చులు తగ్గించుకోవడం వలన ఆర్థిక స్థితిగతుల్లో పెద్ద మార్పులు రావన్న సంగతిని వారు గమనించడం లేదు. ప్రజల ఆస్తులు, అప్పులను సర్వే చేసే అఖిల భారత వ్యవస్థ ఎఐఆర్‌డిఐఎస్ 2013 కు, 2019 కి మధ్య కాలంలో గ్రామీణ ప్రాంతంలో అప్పుల పాలైన కుటుంబాల సంఖ్య 11 శాతం పెరిగినట్టు తేల్చింది. దానితోబాటు సగటు కుటుంబ రుణం 43 శాతం పెరిగినట్టు కూడా తేల్చింది. అంతేగాక సగటు ఆస్తుల విలువ 39 శాతం తగ్గినట్టు నిర్ధారించింది. ఇదంతా కేవలం 7 సంవత్సరాల మధ్య కాలంలో మాత్రమే సుమా. ఇక పట్టణాలలో పరిస్థితి కూడా ఏమంత మెరుగ్గా లేదు. స్వయం ఉపాధి ద్వారా జీవించే కుటుంబాల రుణం 24 శాతం పెరిగింది. సగటు ఆస్తుల విలువ 29 శాతం తగ్గింది. అంటే దేశంలో ప్రజల సంపద నయా ఉదారవాద కాలంలో క్షీణించింది అన్నది స్పష్టం. ఇక రెండో విధంగా సర్దుబాటు చేసుకునేవారి విషయం చూద్దాం. తమ వినిమయాన్ని తగ్గించుకోవడం ద్వారా జీవన వ్యయ భారాన్ని తగ్గించుకోవాలనుకునేవారి విషయంలో కనీస పోషకాహారం 2200 క్యాలరీలు కూడా పొందలేకపోతున్నవారి శాతం 1993-94లో 58 ఉంటే 2011-12 నాటికి అది 68 శాతానికి పెరిగింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి. ఇక పట్టణాలకు వస్తే కనీసం 2100 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేనివారి శాతం 57 నుండి 65కి పెరిగింది. 2017-18లో మళ్ళీ సర్వే జరిపితే వచ్చిన గణాంకాలు మరీ ఘోరంగా ఉన్నాయి. దాంతో ఆ గణాంకాల వివరాలను బహిరంగ పరచడానికి మోడీ ప్రభుత్వం సాహసించలేదు. ఆ సర్వేలో గ్రామీణ ప్రాంతంలో కనీసపు స్థాయిలో పౌష్టికాహారం పొందలేకపోతున్నవారి శాతం 80 దాటింది. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రపంచ బ్యాంక్ నివేదికలు మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఉంటున్నాయి. రోజుకు తలసరి ఖర్చు రూ.53 కన్నా తక్కువ చేస్తున్నవారి శాతం 2011-12 లో 12 ఉంటే 2022-23లో అది 2 శాతానికి తగ్గిందని ఆ నివేదికలు అంటున్నాయి! ఆ యా దేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్టమైన ప్రమాణాలనే ప్రాతిపదికగా తీసుకుని ప్రపంచబ్యాంక్ ఈ నిర్ధారణలకు వచ్చింది. తద్వారా పలు మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు పేదరికం తగ్గిపోయిందంటూ చేసుకుంటున్న ప్రచారానికే వంత పాడుతోంది. కోట్లాది మంది ప్రజలు పేదరికం లోంచి విముక్తి చెందారంటూ సాగుతున్న ఈ ప్రచారం కేవలం క్రూరమైన అవహేళన మాత్రమే. ఐరాస నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను ఎంత వరకూ ఆ యా దేశాలు చేరుకోగలిగాయన్న విషయం రాబోయే రోజుల్లో ముందుకు రానుంది. అందుచేత ఇటువంటి తప్పుడు ప్రచార హోరు మరి కాస్త పెరుగుతుంది.

# వలసలపై రాజకీయ రాద్ధాంతమేల?




అసోం ఒప్పందంలో నిర్దేశించిన షరతులతో రూపొందించిన ప్రత్యేక నిబంధనగా పౌరసత్వ చట్టంలో చేర్చిన 6ఎ సెక్షన్‌పై సుప్రీం కోర్టు తీర్పును అసోంలోని వివిధ రాజకీయ పక్షాలు, విద్యార్థులు, యువజన సంఘాలు ఈ నెల 17న స్వాగతించాయి. ఆరు సంవత్సరాల పాటు హింసాత్మకంగా సాగిన విదేశీయుల వ్యతిరేక ఉద్యమం అనంతరం 1985లో అసోం ఒప్పందంపై సంతకాలు జరిగాయి. 1971 మార్చి 25 తరువాత అసోంలోకి ప్రవేశిస్తున్న విదేశీయుల పేర్లను కనిపెట్టి, ఓటర్ల జాబితాల్లో నుంచి తొలగించి, వారిని తిప్పి పంపేందుకు చర్యలు తీసుకోవాలని ఇతర క్లాజులతో పాటు ఆ ఒప్పందం స్పష్టం చేసింది. 1966 జనవరి 1, 1971 మార్చి 25 మధ్య అసోంకు వచ్చిన వలస ప్రజలకు భారతీయ పౌరసత్వం మంజూరు చేస్తున్న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ చెల్లుబాటును సుప్రీంకోర్టు మెజారిటీ తీర్పులో ధ్రువీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డివై చంద్రచూడ్ సారథ్యంలోని రాజ్యాంగ ధర్మాసనం అసోంలో ప్రవేశానికి, పౌరసత్వం మంజూరుకు 1971 మార్చి 25ను కటాఫ్ తేదీగా నిర్ణయించడం సరైనదేనని కూడా ధ్రువీకరించింది. విదేశీ జాతీయులకు వ్యతిరేకంగా ఇతర సంస్థలతో కలసి అసోం ఉద్యమానికి సారథ్యం వహించిన అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ (ఎఎఎస్‌యు ఆసు) ఆ తీర్పును అసోం ఒప్పందం విజయంగా అభివర్ణించింది. అసోం ఉద్యమం, అసోం ఒప్పందం హేతుబద్ధతను ఆ తీర్పు తిరిగి స్పష్టం చేసిందని ఆసు ఒక ప్రకటనలో తెలియజేసింది. ఒప్పందంలోని ప్రతి క్లాజును పూర్తిగా అమలు జరపాలని విద్యార్థి సంఘం మళ్లీ కోరింది. ఎన్‌జిఒలు అసోం పబ్లిక్ వర్క్, అసోం సమ్మిళిత మహాసంఘ, తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. రాష్ట్ర ఆర్థిక, అభివృద్ధి లక్ష్యాలపై నమ్మశక్యంగాని భారాన్ని మోపుతున్న, జనాభాపరమైన మార్పులు కలిగిస్తున్న అక్రమ వలసల ప్రవాహానికి కారణంగా 6ఎ సెక్షన్‌ను అవి గర్హించాయి. తమ రాజకీయ, భాషపరమైన, సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు, సంరక్షణకు అసోం ప్రజలకు గల హక్కుకు ఆ సెక్షన్ ముప్పు అని ఎన్‌జిఒలు ఆరోపించాయి. సెక్షన్ 6ఎను వివక్షపూరితం, నిరంకుశం, అక్రమం అని ప్రకటించవలసిందిగా అవి సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశాయి. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు పలు ఆసక్తికర పరిణామాలకు దారితీస్తోంది. పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి 2014 డిసెంబర్ 31కు ముందు భారత్‌లో ప్రవేశించిన ముస్లింలు కాకుండా హిందు, సిక్కు, బౌద్ధులు, జైన్, పార్సీ లేదా క్రైస్తవ వర్గాలకు చెందిన శరణార్థులకు పౌరసత్వం మంజూరు చేయాలని కోరుతున్న వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)లోని సెక్షన్ 6బి కి చట్టంలోని సెక్షన్ 6ఎ చెల్లుబాటు విరుద్ధంగా ఉన్నది. అసోంతో సహా ఈశాన్య ప్రాంత రాష్ట్రాల ఇన్నర్ లైన్ పర్మిట్ పరిధిలోకి వచ్చే ఆరు షెడ్యూల్ ప్రాంతాలు, భాగాలను సిఎఎ మినహాయించిందన్నది గమనార్హం. ఇండియన్ యూనియన్ ఆఫ్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్), అసోం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, పలు ఇతర సంస్థలు ఆ సవరణను సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. ఆ పిటిషన్ ఇప్పటికీ సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నది. పౌరసత్వ సవరణ చట్టంలోని ధ్రువీకృత 6 క్లాజ్ కారణం గా 1971 మార్చి 25 తరువాత వలస వచ్చిన జైనులు, సిక్కులు, పార్సీలు, బౌద్ధులు, క్రైస్తవ శరణార్థులతో పాటు ఏ హిందువుకూ అసోంలో పౌరసత్వం ప్రదానం కాబోదు. సిఎఎ సెక్షన్ 6బి ఆరు ముస్లిమేతర మత వర్గాలకు పౌరసత్వం మంజూరుకు వర్తించబోదు. అసోంలో పూర్తి అయిన జాతీయ పౌరసత్వ నమోదు (ఎన్‌ఆర్‌సి)లో దాదాపు 19 లక్షల పేర్లను జాబితాలో నుంచి తొలగించారు. అలా తొలగింపునకు గురైనవారిలో అధిక సంఖ్యాకులు బెంగాలీ ముస్లింలు. అధికార బిజెపి అసోం, పశ్చిమ బెంగాల్‌లో బెంగాలీ ఓటర్లను ఆకట్టుకోవడానికి చేసిన ఎన్నికల వాగ్దానాల్లో ఒకటి బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన బెంగాలీ హిందువులకు పౌరసత్వం మంజూరు చేయడం. పౌరసత్వ చట్టం 6ఎ చెల్లుతుందని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో అధికార బిజెపికి ముఖ్యంగా అసోంలో సిఎఎ పేరిట ఎన్నికల్లో ఓట్ల లబ్ధి పొందడం కష్టం అవుతుంది. 1979 నుంచి 1985 వరకు అసోం ఉద్యమానికి సారథ్యం వహించిన అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ (ఆసు), ఇతర సంస్థలు అక్రమ శరణార్థులను గుర్తించి, తిప్పి పంపేందుకు ప్రాతిపదిక సంవత్సరం 1948 జులై 19 కావాలని తొలుత కోరాయి. కాని కేంద్రంలోని అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 1971 కటాఫ్ సంవత్సరానికి కట్టుబడి ఉంది. దానిని అసోంలో ఆందోళనకారులైన విద్యార్థులు, యువజన సంస్థలు తిరస్కరించాయి. తుదకు పలు సంప్రదింపుల అనంతరం ప్రాథమిక కటాఫ్ తేదీని 1966కు మార్చారు. అయితే, 1966 జనవరి 1, 1971 మార్చి 24 మధ్య ప్రవేశించిన విదేశీ జాతీయులకు గుర్తించిన తేదీ నుంచి పది సంవత్సరాల వరకు ఏ ఓటింగ్ హక్కూ ఉండదు. తుది కటాఫ్ తేదీ 1971 మార్చి 25గానే కొనసాగింది. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అసోంలో ముఖ్యమంత్రి హితేశ్వర్ సైకియా సారథ్యంలోని తమ సొంత పార్టీ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. ఆ ఒప్పందంలోని షరతుల్లో అది ఒకటి. ఎఎఎస్‌యు, ఆసు పూర్వపు నాయకులు ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ అస్సాం గణ పరిషత్ (ఎజిపి), ఇతర సంస్థలు 1948 జులై 19ని కటాఫ్ తేదీగా కోరుతున్నందున అవి పౌరసత్వ చట్టం సెక్షన్ 6ఎ తొలగింపునకు వ్యతిరేకంగా కోర్టు కేసు దాఖలు చేసిన పిటిషనర్లకు మద్దతు ఇచ్చి ఉండవలసింది. అయితే, అసోం ఒప్పందంపై సంతకం చేసిన సంస్థ నాయకులు అసోంలో విదేశీ జాతీయుల గుర్తింపునకు కటాఫ్ తేదీగా 1971 మార్చి 25ను నిర్ధారించే అసోం ఒప్పందాన్ని ఆమోదించక తప్పలేదు. సిజెఐ చంద్రచూడ్ బహుశా ఈ సమస్యను అర్థం చేసుకుని ఉంటారు. అప్పటికే భారత్‌లోకి ప్రవేశించిన, దేశంలోకి ప్రవేశించవచ్చునని భావిస్తున్న శరణార్థుల ప్రవాహాన్ని తట్టుకునేందుకు సెక్షన్ 6ఎను ప్రవేశపెట్టారని ఆయన అందుకే వివరించారు. భారతీయ రాష్ట్రాలపై అటువంటి వలస వల్ల ఆర్థిక, సాంస్కృతిక ప్రభావంతో భారత సంతతి శరణార్థులకు సంబంధించిన మానవతావాద ఆందోళనలను సమతుల్యం చేస్తూ అసోం ఒప్పందాన్ని 'రాజకీయ పరిష్కారం' గాను, సెక్షన్ 6ఎను 'శాసనపరమైన పరిష్కారం' గాను ఆయన అభివర్ణించారు. కటాఫ్ తేదీ 1971 మార్చి 25 సహేతుకమైనదేనని ఆయన అన్నారు. ఎందుకంటే అది 1971 మార్చి 25న పాకిస్తాన్ ప్రారంభించిన 'ఆపరేషన్ సెర్చ్‌లైట్' తరువాత ప్రవేశించిన వారి నుంచి 'విభజన శరణార్థులను' గుర్తించింది. ఆ తరువాత ప్రవేశించినవారిని 'యుద్ధ శరణార్థులు' గా పరిగణించి, ఆ కారణంగా అక్రమ ప్రవేశకులుగా పేర్కొన్నారు. సమీపంలోని బంగ్లాదేశ్ నుంచి అధిక సంఖ్యలో విదేశీ జాతీయుల వలస అసోంలో జనాభాపరమైన మార్పునకు దారి తీసిందనడంలో సందేహం ఏమాత్రం లేదు. అయితే. ఆ వలసకు కారణం చారిత్రకమైనది, రాజకీయపరమైనది కూడా. ఆ సమస్యను రాజకీయ అంశం చేయడం లేదా న్యాయపరమైన యుద్ధంగా పరిగణించడం కన్నా ఆచరణాత్మక పరిష్కారం అవసరం.

# యాహ్యా సిన్వర్ మరణానంతరం

హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ ఇజ్రాయెల్ దాడిలో మరణించినట్లు 17వ తేదీన ధ్రువీకరణ అయిన తర్వాత గాజా యుద్ధంతో ప్రత్యక్ష సంబంధం గల ఆరు పక్షాల నుంచి తమ తమ స్పందనలు వినిపించాయి. ఆ పక్షాలు ఇజ్రాయెల్, హమాస్, గాజా ప్రజలు, ఇరాన్, హెజ్బొల్లా, అమెరికా. వారి స్పందనలను పరిశీలించినపుడు, సిన్వర్ మృతితో గాజా యుద్ధం ముగిసిపోవచ్చునా? లేక భవిష్యత్తు ఏ విధంగా ఉండగలదు? అనే ప్రశ్నలకు మనకు సమాధానాలు లభిస్తాయి. వారి స్పందనలను ఇపుడు చూద్దాము. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మాట్లాడుతూ, సిన్వర్ మరణంతో గాజా యుద్ధం ముగియలేదు, కొనసాగుతుందన్నారు. అయితే అది ముగియటానికి ఇది ఆరంభమని, ముగిసేందుకు రెండు షరతులున్నాయని ప్రకటించారు. ఒకటి, హమాస్ దళాలు ఆయుధాలను పూర్తిగా విడిచిపెట్టి లొంగిపోవటం. రెండు, తమ వద్ద గల ఇజ్రాయెలీ బందీలను వదలివేయటం. ఈ రెండు జరిగితే గాజాలో తమ యుద్ధం వెంటనే ఆగిపోతుంది.ఇందుకు బదులుగా హమాస్ ప్రతినిధులు, ముందుగా యుద్ధాన్ని ఆపటంతోపాటు ఇజ్రాయెలీ సైన్యం గాజా నుంచి నిష్క్రమిస్తే అపుడు బందీలను వదలగలమన్నారు. ప్రత్యక్షంగా తలపడుతున్నది వీరిద్దరు అయినందున, మొదట వీరి ప్రకటనలలోని మంచి చెడులను విచారించి, పైన పేర్కొన్న తక్కిన నాలుగు పక్షాల విషయం ఆ తర్వాత చూద్దాము. నెతన్యాహూ చెప్పిన దాని ప్రకారం హమాస్ రెండు షరతులకు అంగీకరించినట్లయితే గాజా ప్రజలకు లభించేదేమిటి? యుద్ధం ముగిసి వారు సుఖశాంతులతో జీవించగలగటం. అంతేతప్ప మరేమీలేదు. అక్కడి నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించటం, వెస్ట్ బ్యాంక్ సహా మొత్తం పాలస్తీనాపై తమ ఆధిపత్యాన్ని వదలటం, వెస్ట్ బ్యాంక్‌లో వేలాది యూదుల చట్టవిరుద్ధమైన సెటిల్మెంట్లను రద్దు చేయటం, స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుతో రెండు స్వతంత్ర దేశాల సృష్టికి అంగీకరించటం వంటివేవీ లేవు. ఇవన్నీ వెంటనే జరగకున్నా, ఆ దిశలో ముందుకు పోయేందుకు తమ షరతులు మొదటి అడుగులు కాగలవని అన్నట్లయితే అందుకు అర్థం ఉండేది. మొత్తం పాలస్తీనా ఉద్యమంలో, ఘర్షణలలో వీటన్నింటికి పరస్పర సంబంధం ఉంది. మొదట యాసిర్ అరాఫత్ నాయకత్వాన పాలస్తీనా విమోచన సంస్థ (పిఎల్‌ఒ) నుంచి, ఆ వెనుక హమాస్ వరకు అందరి ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాల లక్ష్యాలు స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటు. ఈ మొత్తం చరిత్రలోకి ఇక్కడ వెళ్లలేము గాని, సాక్షాత్తూ ఐక్యరాజ్య సమితి తీర్మానించిన ఈ ఏర్పాటును రకరకాల కుయుక్తులతో ఇజ్రాయెల్, దాని మద్దతుదారులైన అమెరికా కూటమి దశాబ్దాల తరబడి ఉల్లంఘిస్తూ రావటం వల్లనే, పరిస్థితి ఇంత విషమంగా మారింది. అటువంటి స్థితిలో, ఈ మౌలికమైన ప్రశ్నను, అందుకు పరిష్కార మార్గాన్ని ప్రస్తావించకుండా, తమ రెండు షరతులకు సమ్మతిస్తే గాజా ప్రజలు సుఖసంతోషాలతో జీవించవచ్చుననటంతోని కాపట్యం కనిపిస్తున్నదే. అంతేకాదు. హమాస్‌తో నిమిత్తం లేకుండా గత ఏడాదిగా సాగుతున్న తీవ్ర ఘర్షణలకు ముందు నుంచే నెతన్యాహూ మూడు ముఖ్యమైన వాదనలు చేస్తూ వస్తున్నారు. ఒకటి, స్వతంత్ర పాలస్తీనా సృష్టికి తాము అంగీకరించే ప్రసక్తి లేదు. రెండు, గాజాలో తమ సైనిక నియంత్రణ, పరిపాలనా నియంత్రణ కొనసాగుతాయి. మూడు, వెస్ట్ బ్యాంక్ ప్రాంతం ఇజ్రాయెల్‌లో ఒక భాగమే తప్ప వేరు కాదని, అందువల్ల అక్కడ యూదుల సెటిల్మెంట్లు కొనసాగుతాయని, అవి ఎంత మాత్రం చట్టవిరుద్ధం కాదని. ఈ మూడింటిపై వేరే వ్యాఖ్యానాలు అవసరం లేదు. ఈ వైఖరి తగదని అమెరికా సైతం అపుడపుడు సూచన మాత్రంగా అంటుంటుంది గాని, అందులో నటనలు తప్ప చిత్తశుద్ధి లేదని ఇజ్రాయెల్‌కు తెలుసు గనుక ఆ మాటలను ఎప్పుడూ పట్టించుకోలేదు. ఇక



ఐక్యరాజ్య సమితి, ఇతరత్రా అంతర్జాతీయ చట్టాలపట్ల వారికి ఎన్నడూ లెక్కలేదు. ఈ స్థితిలో, నెతన్యాహూ రెండు షరతుల అర్థ తాత్పర్యాలేమిటో ఎవరైనా గ్రహించవచ్చు. అందుకు ఒకే ఒక అర్థం పాలస్తీనా ప్రజలు స్వతంత్ర దేశ లక్ష్యాన్ని వదులుకొని, ఆయుధాలతో సహా తమకు లొంగిపోయి, ఇజ్రాయెల్‌లో భాగంగా మారి, ద్వితీయశ్రేణి పౌరులుగా అణిగిమణిగి జీవించాలి. ఇక హమాస్ ప్రతినిధుల స్పందనలను గమనించినపుడు వారందుకు ఎంతమాత్రం సిద్ధంగా లేరని అర్థమవుతుంది. యథాతథంగా వారన్నది మొదట ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని నిలిపివేసి సైన్యాన్ని వాపస్ తీసుకున్నట్లయితే అపుడు బందీలను వదలగలమని. అందులో, పాలస్తీనా రాజ్యాన్ని గుర్తించటమనే షరతు లేదు. అది వెంటనే జరిగేది కాదని, అంతకన్న ముఖ్యంగా ఇజ్రాయెల్ ఆ పని చేయబోదని వారికి తెలుసు. అటువంటపుడు, అసాధ్యమైన షరతుల విధింపులో వివేకం లేదు. చేయవలసింది తక్షణ సమస్య పరిష్కారం. ఇజ్రాయెల్‌కు కూడా తక్షణం కావలసింది బందీల విడుదల. ప్రస్తుత సమస్య మొదలైంది నిరుడు ఆగస్టులో హమాస్ దాడి జరిపి 1200 మందిని చంపి, 100 మందికి పైగా బందీలుగా తీసుకోవటంతో. ఇది తేలాలంటే, ఐక్యరాజ్య సమితిలో లేక మధ్యవర్తులకో ఆ బందీలను హమాస్ అప్పగించటం, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపి సైన్యాన్ని ఉపసంహరించటం ద్వారా జరపవచ్చు. మిగిలిన విషయాలు తర్వాత వస్తాయి. ఇపుడు అటువంటిది ఏమైనా జరగగలదో చూడాలి. పోతే, సిన్వర్ మరణంతో తమ పోరాటం ఆగదని, ఆయన స్థానంలో మరొకరి ఎంపిక జరుగుతుందని కూడా హమాస్ ప్రకటించింది. ఆ విధమైన ఆ సంస్థ స్పందనను, సిన్వర్ వీరుని వలే ప్రాణత్యాగం చేశాడని ఆయన నుంచి తాము స్ఫూర్తిని పొంది స్వతంత్ర పాలస్తీనా పోరాటాన్ని కొనసాగించగలమని గాజాలో, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ల నుంచి వినవచ్చిన మాటలను గమనించినపుడు, ఇవన్నీ భవిష్యత్తుకు సూచనలవుతున్నట్లు ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అనగా, 1948లో మొదలై 74 సంవత్సరాలుగా నిరంతరాయంగా సాగుతున్న పాలస్తీనా ప్రజల ఉద్యమం సిన్వర్ మరణంతో ఆగబోవటం లేదన్నమాట. మరొక వైపు ఇరాన్, హెజ్బొల్లాల నుంచి కూడా ఇదే విధమైన స్పందనలు వెలువడ్డాయి. వాస్తవానికి పరిస్థితి ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగవచ్చునేమో అన్నంత ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడి తర్వాత, ఇక తామెందుకు తీవ్రమైన ప్రతీకారం తీర్చుకొనగలమని నెతన్యాహూ ప్రకటించారు కూడా. వారి దాడులు ఇరాన్ చమురు బావులపైనైనా, అణు కేంద్రాలపైనైనా, నగరాలపైనైనా లేక ఇరాన్ అగ్ర నాయకులపైనైనా అనే ఊహాగానాలు ఇప్పటికీ సాగుతున్నాయి. ఒకవేళ అటువంటిది జరిగితే తాము ఇజ్రాయెల్‌తోపాటు, దాని మద్దతుదారు అయిన సౌదీ అరేబియా చమురు బావులపై దాడులు చేయగలమని ఇరాన్ హెచ్చరించింది. ఇదంతా వచ్చే నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ఏ విధంగా పరిణమించవచ్చునన్నది అట్లుంచితే, సిన్వర్ మృతి తర్వాత ప్రస్తుతానికి మాత్రం, ఇరాన్ నాయకత్వం ఆయన త్యాగాన్ని పొగిడి, పాలస్తీనా పోరాటానికి తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. హెజ్బొల్లా ప్రకటన కూడా అదే విధంగా ఉంది. వాస్తవానికి హమాస్, ఇరాన్, హెజ్బొల్లాలకు ఇజ్రాయెల్‌పై, అమెరికా సామ్రాజ్యవాదంపై ఉమ్మడిగా పోరాడటం మినహా మార్గాంతరం లేదు. వేర్వేరు కారణాలతో ఈ ముగ్గురి ఆత్మరక్షణలు, ఇతర ప్రయోజనాల మధ్య అవినాభావ సంబంధం ఉంది. తొలి దశలో పాలస్తీనాతో అరబ్ దేశాలకు సంఘీభావం ఉండేది. అందువల్ల వారు ఒకటై ఇజ్రాయెల్‌తో యుద్ధాలు చేశారు. కాని క్రమంగా అరబ్ దేశాలలో కొత్తతరం నాయకత్వాలు, వారికి కొత్త తరహా ఆర్థికాది ప్రయోజనాలు ఏర్పడటంతో, పాలస్తీనాతో ప్యాన్ అరబిజం అనే సంఘీభావం బలహీనపడ సాగింది. అమెరికాతో, యూరప్‌తో, తద్వారా ఇజ్రాయెల్‌తో అనుబంధాలు పెరిగాయి. ఆ విధంగా పాలస్తీనా ఇంచుమించు ఏకాకి అయింది. ఈ కొత్త పరిస్థితులలో, అమెరికా ఇరాన్ వైరమన్నది పాలస్తీనియన్లకు ఇరాన్‌తో పాటు హెజ్బొల్లా, హూతీ, ఇరాకీ, సిరియా, లెబనాన్ వంటి కొత్త మిలిటెంట్ గ్రూపులను మద్దతుదారులు చేసింది. యాహ్యా సిన్వర్ మృతితో నిమిత్తం లేకుండా పాలస్తీనియన్ల ఉద్యమం కొనసాగుదలకు ఈ పరిస్థితులు తోడ్పడుతాయి. నామమాత్రమే అయినప్పటికీ వివిధ అంతర్జాతీయ సంస్థలతో పాటు అనేక ప్రపంచ దేశాలు, ప్రజల సానుభూతి ఉండనే ఉన్నది. ఇజ్రాయెల్, అమెరికా శిబిరాలు ఈ విషయంలో ఏకాకులు కావటం ఇందుకొక గుర్తు వంటిది. చివరగా అమెరికా స్పందన గురించి చెప్పుకోవాలి. అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ, సిన్వర్ మరణం ఇజ్రాయెల్‌కు, ప్రపంచానికి కూడా శుభవార్త అన్నారు. దీనిని నెతన్యాహూ ఒక అవకాశంగా తీసుకుని గాజా యుద్ధం ముగించేందుకు మార్గాన్ని వెతకాలని సూచించారు. పైన పేర్కొన్న నెతన్యాహూ రెండు షరతులలో బైడెన్ ఈ సూచన ప్రతిఫలించటం కనిపిస్తున్నదే. నెతన్యాహూ వలెనే ఆయన కూడా, పాలస్తీనా మౌలిక సమస్య పరిష్కారం గురించి మాట్లాడలేదు. కాని అందులో ఆశ్చర్యం లేదు. పాలస్తీనాను ఉద్దేశపూర్వకంగా రెండు ముక్కలు చేసి ఇజ్రాయెల్‌ను సృష్టించటం మొదలుకొని, రెండు స్వతంత్ర దేశాల ఏర్పాటుకు ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాన్ని భంగపరచటం నుంచి, అడుగడుగునా ఒప్పందాల పేరిట నటనల నుంచి ఇజ్రాయెల్ మారణకాండలకు ఆయుధాలు, ధన సహాయాలు చేయటం వరకు అమెరికా తన ప్రయోజనాల పరిరక్షణకే పని చేస్తూ వస్తున్నదనేది ఈ సుదీర్ఘ విషాదంలోని అంతిమ సత్యం.